www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -139 సోమవారం18 ఆగస్టు 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## రాహుల్ ఆధారాలు చూపాలి లేదంటే

# క్షమాపణలు చెప్పాలి

### కాంగ్రెస్ పార్టీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఈసీ

అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం...


ఓటర్లకు ఎల్లప్పుడూ బండరాయిలా అండగా ఉంటామని స్పష్టీకరణ

బీహార్ ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పక్షపాతం లేదన్న సీఈసీ

తప్పుడు ప్రచారాలతో తమ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణ

ఓటర్ల ఫోటోలు బహిరంగంగా ప్రదర్శించడం వ్యక్తిగత గోప్యతకు భంగమేనని ఆగ్రహం

ఎన్నికల కమిషన్ ఎవరికీ భయపడదు : సీఈసీ జ్ఞానేశ్ కుమార్




**న్యూఢిల్లీ ఆగస్టు 17, ప్రజావినికిడి :** ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' ఆరోపణలపై ఏడ్రోజుల్లోగా అఫిడవిట్ సమర్పించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. లేదంటే క్షమాపణ చెప్పాలన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఆ ఆరోపణల్లో నిజం లేనట్టేనని వివరించారు. ఓటర్ల మోసం ఆరోపణలు నిరాధారమైనవనీ, రాజకీయ ప్రేరేపితమైనవని చెప్పారు. "మీ ఆరోపణలపై అఫిడవిట్ సమర్పించాలి. లేదా దేశానికి క్షమాపణ చెప్పాలి. మూడో ఆప్షన్ లేదు. ఏడు రోజుల్లోగా అఫిడవిట్ మాకు అందకుంటే దాని అర్థం ఆ ఆరోపణల్లో నిజం లేనట్టే" అని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. ఎన్నికల కమిషన్(ఈసీ) ఎవరికీ భయపడదని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఎన్నికల సమగ్రతకు కమిషన్ నిబద్ధతతో ఉందని చెప్పారు. ఈసీ రాజకీయ పార్టీలకు, ప్రచారాలకు, నిరాధారమైన ఆరోపణలకు భయపడదని అన్నారు. తమపై వచ్చిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవని చెప్పారు. మిగతాది 2లో...




## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# సీపీ రాధాకృష్ణన్

- ధన్‌ఖడ్ రాజీనామాతో తప్పనిసరి అయిన ఉపరాష్ట్రపతి ఎన్నిక
- ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్
- సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఫలితాలు
- ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు స్పష్టమైన సంఖ్యాబలం
- గతంలో జార?ండ్ గవర్నర్‌గా, ఎంపీగా పనిచేసిన రాధాకృష్ణన్
- ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే యోచనలో ఇండియా కూటమి

2లో.



2లో.

## ఈ దీపావళికి

# డబుల్ బోనస్

జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు

ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని

ధరలు తగ్గించి సామాన్యులకు మేలు చేయడమే లక్ష్యం

నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం

నిత్యావసరాలపై 5 శాతం, ఇతర వస్తువులపై 18 శాతం పన్ను

సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం

## పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే

# సహించేది లేదు

### ఎమ్మెల్యే తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

జూనియర్ ఎన్టీఆర్ సినిమాపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వివాదాస్పద వ్యాఖ్యలు

తెలుగు యువత నేతతో మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్

గ్రూపు రాజకీయాలు, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే సహించేది లేదని స్పష్టీకరణ

మరో ఇద్దరు ఎమ్మెల్యేల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి



2లో.




## ఉగ్ర లింకుల కేసులో

# వ్యక్తి అరెస్టు

జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్

ధర్మవరంలో వెలుగు చూసిన ఉగ్ర కార్యకలాపాలు

బిర్యానీ వ్యాపారి నూర్ మహమ్మద్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

2లో.

## బీజేపీ ని అఫిడవిట్

# అడగరేం?

### ఇసికి ప్రేమతో మోదీ కొత్త చట్టం



**ఔరంగాబాద్:ఆగస్టు 17,ప్రజావినికిడి** కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ఆదివారం రాత్రి బీహార్‌లో ఎన్నికల సంఘం ప్ర ధానాధికారి జ్ఞానేశ్ కుమార్‌పై ఘా టుగా స్పందించారు. ప్రతిపక్షాల పట్ల వివక్ష లేదని ఆయన చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి సాగించే ఓట్ల చోరీకి ఎన్నికల సంఘం సహకరిస్తూ ఉన్నందున అందుకు ప్రత్యుపకారంగా మోడీ ప్రభుత్వం ఏకంగా ఓ చట్టం తీసుకువచ్చిందని చెప్పారు. ఇది పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి తంతు అయిందన్నారు. మిగతాది 2లో...



# రైజింగ్-2047కు దిశా నిర్దేశం

- ఉన్నతస్థాయి సలహా మండలి ఏర్పాటు : ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం
- దువ్వూరి సుబ్బారావు, రఘురామ్ రాజన్, అరుణా రారు, జయతీ ఘోష్,
- హర్ష మందిర్‌తోపాటు మొత్తం 16 మందితో కౌన్సిల్
- టెక్నాలజీపై ఇండియా స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో భాగస్వామ్యం
- పరిపాలన, ఆర్థిక, విద్య, సాంకేతిక, పర్యావరణ, సామాజిక న్యాయాలపై దృష్టి
- ఎప్పటికప్పుడు మంత్రివర్గానికి సూచనలు, సలహాలుఆర్నెల్లకోసారి సమీక్షలు
- డిసెంబరు 9న ప్రజల ముందుకు విజన్ డాక్యుమెంట్

2లో.

## బనకచర్ల ప్రాజెక్టుపై

# తేల్చాల్సింది కేంద్రమే!

### :విశాఖలో భట్టి కీలక వ్యాఖ్యలు..

- మిగులు జలాల వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు కట్టాలని స్పష్టీకరణ
- నీటి వాటాలపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రమేనన్న భట్టి
- విశాఖలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' నిరసనలో తెలంగాణ డిప్యూటీ సీఎం



**విశాఖఆగస్టు 17,ప్రజావినికిడి**

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతేమిగతాది 2లో...

# రాహుల్ ఆధారాలు చూపాలి లేదంటే క్షమాపణలు చెప్పాలి

(మొదటి పేజి తరువాయి)
తమపై అపవాదు వేస్తే సహించ బోమని తెలిపారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగానికి తలవంచుతుంది కానీ రాజకీయ ప్రతీకార చర్యలకు కాదని ఆయన స్పష్టం చేశారు. ఈసీ భుజంపై తుపాకీ పెట్టే రాజకీయాలు చోటు చేసుకున్నాయని చెప్పారు.
ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షాల నుంచి విమర్శలు వినిపి స్తున్న నేపథ్యంలో ఆదివారంనాడిక్కడ నేషనల్ మీడియా సెంటర్ (ఎన్ఎంసీ)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, సుఖ్బీర్ సింగ్ సంధు, సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషన్ మనీశ్ గర్గ్, డిప్యూటీ ఎన్నికల కమిషనర్ సంజరు కుమార్, డైరెక్టర్ జనరల్ ఆశిష్ గోయల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ విజరు కుమార్ పాండేలతో కలిసి జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు.
ఎన్నికల కమిషన్ ఎలాంటి వివక్షకు తావివ్వదనీ, తమకు అన్ని పార్టీలూ సమానమేనని సీఈసీ అన్నారు. ఈసీ తటస్థంగా ఉంటూ రాజ్యాంగ బాధ్యతలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం ఎన్నికల కమిషన్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాతే ఏ పార్టీ అయినా పుడుతుందనీ, అలాం టప్పుడు రాజకీయ పార్టీలపై ఎన్నికల కమిషన్ ఎలా వివక్ష చూపిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈసీకి ఏ పార్టీ పట్ల విముఖత ఉండదని చెప్పారు. ఎవరు ఏ రాజకీయ పార్టీకి చెందినవారైనా రాజ్యాంగ బాధ్యతల నుంచి ఈసీ వెనక్కు మళ్లే ప్రసక్తే లేదన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడూ ఓటు నమోదు చేసుకోవాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందని సీఈసీ చెప్పారు. పార్టీల సిద్ధాంతాలు, అఫిలియేషన్‌తో తమకెలాంటి సంబం ధమూ ఉండదనీ, చట్టప్రకారం అందరినీ సమా నంగా చూస్తామని జ్ఞానేశ్ కుమార్ వివరించారు.

### తప్పుడు ఆరోపణలకు భయపడం
బీహార్ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ డబుల్ ఓటింగ్ ఆరోపణలను తోసిపుచ్చారు. ఆరోపణలు చేసేటప్పుడు ప్రూఫ్ ఉండాలనీ, అవి లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. "కొందరు డబుల్ ఓటింగ్ అంటూ ఆరోపణలు చేస్తున్నారు. ప్రూఫ్ అడిగితే జవాబు ఇవ్వడం లేదు. ఇలాంటి తప్పుడు ఆరోపణలకు ఎన్నికల కమిషన్ కానీ, ఓటర్లు కానీ భయపడరు. దేశ ఓటర్లను లక్ష్యంగా పెట్టుకుని ఈసీ భుజంపై తుపాకీ పెట్టే రాజకీయాలు చోటుచే సుకుంటున్నాయి" అని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో దేశ పౌరులు మాత్రమే ఓటు వేసేందుకు అర్హులని చెప్పారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో విదేశీయులు ఎవరైనా దరఖాస్తులు సమర్పిస్తే వారు తమ జాతీయతను తగిన డాక్యుమెంట్లతో సహా రుజువు చేసుకోవాలనీ, వెరిఫికేషన్ తర్వాత నాన్ సిటిజన్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. బీహార్ ఎస్ఐఆర్‌ను విజయవంతం చేసేందుకు ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు. ఎన్ని ఆరోపణలు వచ్చినా తాము పని చేసుకుంటూ వెళ్తామనీ, ఈసీ పారదర్శకంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఓటర్ల జాబితాపై 28,370 మంది అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఓటరు జాబితాను బూత్ లెవల్ అధికారులు(బీఎల్ఓలు), పార్టీలు, ఏజెంట్లు కలిసి పరిశీలిస్తారన్నారు.

### మరో 15 రోజులు మాత్రమే
బీహార్ ముసాయిదా ఎన్నికల జాబితాలో సవరణలకు మరో 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని సీఈసీ తెలిపారు. అన్ని పార్టీలకూ సమానంగా ఈసీ తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పారు. బీహార్ ఎస్ఐఆర్ కింద ముసాయిదా ఎన్నికల జాబితాపై ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి అనుమానాలు ఉన్నా తమను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సీసీటీవీ ఫుటేజ్‌ను షేర్ చేయకపోవడానికి ఓటర్ల ప్రయి వసీని కాపాడాలన్నదే కారణమని అన్నారు. మెషీన్-రీడబుల్ ఎలక్టోరల్ రోల్స్‌కు సంబంధించి సుప్రీంకోర్టు 2019లో చాలా స్పష్టంగా చెప్పిందనీ, ఇందువల్ల ఓటర్ల ప్రయివసీకి భంగం కలుగుతుందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొందని గుర్తు చేశారు. గత కొద్ది రోజులుగా పలువురు ఓటర్ల ఫోటోలు వాడుకుంటూ వాటిని మీడియాకు ఫార్వర్డ్ చేస్తుండటం చూస్తున్నామనీ, అలాంటప్పుడు మన తల్లులు, ఆడకూతుళ్ల ఫోటోలతో కూడిన సీసీటీవీ ఫుటేజ్‌ను కమిషన్ షేర్ చేయాలా? అని ఆయన ప్రశ్నించారు.

### ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌పై..
పశ్చిమబెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎప్పుడు నిర్వహించాలనేది ఈసీ నిర్ణయిస్తుందనీ, తగిన సమయంలో నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఎన్నికల జాబితాను సవరించడం ఈసీ పని అని ఒక ప్రశ్నకు జ్ఞానేశ్ కుమార్ బదులిచ్చారు.

### నన్నే అడుగుతున్నారెందుకు?: రాహుల్ గాంధీ
రాహుల్ గాంధీ బీహార్‌లో ప్రారంభించిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఈసీపై విమర్శలు గుప్పించారు. తనను మాత్రమే ఈసీ అఫిడవిట్ సమర్పించాలని డిమాండ్ చేస్తోందని, బీజేపీ నేతలు కొద్దిరోజుల క్రితం ప్రెస్‌మీట్ పెట్టినప్పుడు వాళ్లను అఫిడవిట్ ఎందుకు అడగలేదని ఆయన ప్రశ్నించారు.

# ఉగ్ర లింకుల కేసులో వ్యక్తి అరెస్టు

## జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్




**శ్రీ సత్యసాయి ఆగస్టు 17, ప్రజావినికిడి**
ఉగ్ర లింకుల కేసులో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నూర్ మహమ్మద్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో భారీ భద్రత మధ్య నూర్ మహమ్మద్ ని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. పాకిస్తాన్ లోని ఉగ్రవాద సంస్థలతో చాటింగ్ చేస్తూ పట్టుబడ్డాడు. ఎన్ ఐ ఏ కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి కీలక సమాచారం అందడంతో అప్రమత్తమైన ధర్మవరం పోలీసుల గత కొన్ని రోజులుగా నిగా పెట్టారు. అందులో భాగంగానే ధర్మవరం పోలీసులు ఉగ్రవాద భావజాలాన్ని అరికట్టే క్రమంలో, అనుమానితులపై నిఘా ఉంచారు. ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వాట్సాప్ గ్రూపుల్లో చురుకుగా పాల్గొని, జిహాదీ సిద్ధాంతాలకు సంబంధించిన ప్రచార పుస్తకాలను ఉంచుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ తెలియజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ధర్మవరం ఇంచార్జ్ డీఎస్పీ నరసింగప్ప తో కలిసి జిల్లా ఎస్పీ వివరాలను వెల్లడించారు. శనివారం ఉదయం 5 గంటలకు ధర్మవరం ఇంచార్జి డి ఎస్ పి యు.నరసింగప్ప రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ వారికి రాబడిన సమాచారం మేరకు స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి డి.నెం.20/511 వద్ద గల ఇంటిని రైడ్ సెర్చ్ ,తనిఖీ చేశారు. తనిఖీలో కొత్వాల్ నూర్ మహమ్మద్ (42) తండ్రి లేట్ కొత్వాల్ ఆమీర్ ,ముస్లిం (సున్నీ), డి.నెం.20/511, లోనికోటలో వ్యక్తి పట్టుబడ్డాడన్నారు. అతను పాకిస్థాన్‌లోని బ్యాన్ చేసిన ఉగ్రవాద సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న అనేక వాట్సాప్ గ్రూపుల్లో సభ్యత్వం కలిగి ఉన్నట్లు అంగీకరించాడన్నారు. ఈ గ్రూపుల్లో ఉగ్రవాద భావజాలం, దేశ వ్యతిరేక ప్రచారం, జిహాదీ ప్రేరేపణ జరుగుతున్నట్లు వెల్లడైందన్నారు.మొబైల్ ఫోన్, జిహాదీ భావజాలం, ఉగ్రవాద సంస్థల ప్రచారం ఉన్న నిషేధిత సాహిత్యం గల బుక్ ను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు.ధర్మవరం %×% టౌన్ పోలీస్ స్టేషన్‌లో సి ఆర్.ఎన్ ఓ.170/2025 యు/ఎస్ ఈ సి 152, 196 (1)(%ఖు%), 196 (2) ఆర్/డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్, సెక్షన్ 13, 38, 39 అన్ లా ఫాల్ యాక్టివిటీస్ (ప్రివెన్షన్) యాక్ట్ 1967 ప్రకారం నమోదు చేసామన్నారు. ముద్దాయిని అరెస్ట్ చేసి కదిరి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం జడ్జి 14 రోజులు రిమాండుకు ఆదేశించడంతో ముద్దాయిని భారీ భద్రత మధ్య పోలీసులు కడప సెంట్రల్ జైలుకు తరలించారన్నారు. ముద్దాయి నుండి స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ ను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించామన్నారు, ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్ నివేదిక వచ్చిన తర్వాత అతని పాత్ర ఏ మేరకు ఉంది.ఎవరెవరితో సంబంధాలు కలిగి ఉన్నాడు. ఇతర ఉగ్రవాద లింకులు తదితర వివరాలను వెల్లడిస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎస్పి నరసింగప్ప, టూ టౌన్ సిఐ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

(మొదటి పేజి తరువాయి)
గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంలో వచ్చిన భట్టి విక్రమార్క, మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు.
అయితే, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును గట్టిగా సమర్థించారు. పోలవరం నుంచి



వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలించి రాయలసీమను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరదల వల్ల తాము నష్టపోతున్నామని, అలాంటి వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు.

### 'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న భట్టి
ఇదే పర్యటనలో, భట్టి విక్రమార్క ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం పౌర హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చడం ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపించారు. ఈ విషయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన విమర్శించారు.

# ట్రాక్ పై గుర్తు తెలియని మృతదేహం

**మహానంది, ఆగస్ట్17, ప్రజావినికిడి**
మహానంది మండలం గాజులపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో ట్రాక్ పై గుర్తు తెలియని మృతదేహం గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. ఆదివారం ఉదయం ట్రైన్ లో ప్రయాణిస్తున్న గుర్తు తెలియని ప్రయాణికుడు ప్రమాద వశాత్తు కింద పడటంతో మృతిచెందినట్లు తెలుస్తుంది. స్థానికుల సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్ట్ మార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే సహించేది లేదు

**ఆగస్టు 17,ప్రజావినికిడి** తెలుగుదేశం పార్టీలో గ్రూపు రాజకీయాలు, అంతర్గత విభేదాలపై ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, వర్గ పోరును ప్రోత్సహించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పనితీరుపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం కలిగించే చర్యలు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.
వివరాల్లోకి వెళితే, 'వార్ 2' సినిమా విడుదల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తెలుగు యువత నాయకుడు గుత్తా ధనుంజయ నాయుడుతో ఫోన్‌లో మాట్లాడిన ఆడియో సంభాషణ ఒకటి బయటకు వచ్చింది. లోకేశ్ గురించి మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదని, అనంతపురంలో సినిమా ప్రదర్శనకు వీల్లేదంటూ ఎమ్మెల్యే తీవ్రమైన భాషలో హెచ్చరించినట్లు ఆ ఆడియోలో ఉంది. ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ అంశం చంద్రబాబు దృష్టికి వెళ్లినట్టు తాజా పరిణామాల ద్వారా అర్థమవుతోంది. అనంతపురంతో పాటు ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ నియోజకవర్గాల ఎమ్మెల్యేల తీరుపై కూడా ఆయన అసహనంగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నేతల వ్యక్తిగత చర్యల వల్ల పార్టీకి నష్టం వాటిల్లితే, ఆ భారాన్ని పార్టీ ఎందుకు మోయాలని ఆయన సూటిగా ప్రశ్నించినట్లు సమాచారం. ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# రైజింగ్-2047కు దిశా నిర్దేశం

● **ఉన్నతస్థాయి సలహా మండలి ఏర్పాటు : ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం**

**ఆగస్టు 17, ప్రజావినికిడి**
అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూనే అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకోసం రైజింగ్ తెలంగాణ -2047 నినాదాన్ని ప్రభుత్వం ఎత్తుకుంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాలతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాలు, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల కల్పనపై కూడా దృష్టి సారించాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబరు 9న ప్రజల ముందు ఉంచుతామని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. యూపీఎ హయాంలో నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. ఆ కౌన్సిల్ ఇచ్చిన సలహాలు సూచనలతోపాటు వామపక్షాల ఒత్తిడి మేరకు ఉపాధి హామీ, ఆహార, అటవీ, సమాచార హక్కు చట్టాలను నాటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇప్పుడు అదే తరహాలో రాష్ట్రంలో సైతం ఒక సలహా మండలిని ఏర్పాటు చేయడం ద్వారా.. దీర్ఘకాలంలో తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం.అందుకే ఆయా రంగాల్లో నిపుణులైన ప్రముఖుల అభిప్రాయాలు, తెలంగాణ ప్రజల అవసరాలు, వనరుల ప్రాతిపదికన విజన్ డాక్యుమెంట్‌ను రూపొం దిస్తున్నట్టు తెలిసింది. ఇందుకనుగుణంగా ప్రభు త్వానికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలను ఇస్తూ, ఎప్పుడైనా ఎక్కడైనా లోపాలు తలెత్తి, పొరపాట్లు దొర్లితే వాటిని సరిదిద్ది, దిశా నిర్దేశం చేసేందుకు వీలుగా దేశంలోని వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారితో ఒక ఉన్నతస్థాయి సలహా మండలి (హై పవర్డ్ అడ్వైజరీ కౌన్సిల్)ని ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. సంబంధిత ఆర్డర్‌ను జులై 25న ప్రభుత్వం ఆమోదించింది. ఆర్బీఐ మాజీ గవర్నర్లు, ప్రముఖ ఆర్థిక వేత్తలు డాక్టర్ దువ్వూరి సుబ్బారావు, డాక్టర్ రఘురామ్ రాజన్, సామాజిక కార్యకర్త, ఆర్టీఐ యాక్టివిస్ట్ అరుణా రారు, సమ్మిళిత వృద్ధి, ఆహార భద్రత నిపుణురాలు ప్రొఫెసర్ జయతీ ఘోష్, హక్కుల కార్యకర్త, ప్రముఖ న్యాయవాది హర్ష మందిర్‌తోపాటు మొత్తం 16 మంది ఈ కౌన్సిల్‌లో సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు వారితో ప్రభుత్వం సంప్రదింపులు జరిపింది. కౌన్సిల్‌లో ఉండటానికి వారందరూ అంగీకరించినట్టు తెలిసింది. రాష్ట్రంలో పరిపాలన, ఆర్థిక, విద్య, సాంకేతిక, పర్యావరణ, సామాజిక న్యాయం తదితరాంశాలను ఈ కౌన్సిల్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తుంది. ఇందుకవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) అందించనుంది. కాగా విజన్ డాక్యుమెంట్ -2047కు సంబంధించిన క్యాబినెట్ నోట్‌ను జూన్ 23న ప్రభుత్వం ఆమోదించింది. దానిపై ప్రస్తుతం వివిధ స్థాయిల్లో పలు రంగాల్లోని నిపుణులు వర్క్ షాప్‌లు నిర్వహిస్తున్నారు.

# ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ **ఆగస్టు 17,ప్రజావినికిడి**
భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఖరారు చేసింది. మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్న సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన జార?ండ్ గవర్నర్‌గా, 1998 నుంచి 2004 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు సంఖ్యాబలం స్పష్టంగా ఉంది. సుమారు 422 మంది సభ్యుల మద్దతు ఉండటంతో రాధాకృష్ణన్ విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 7న విడుదల చేసింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 9న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ కాగా, ఆగస్టు 22న నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నిక జరగనుంది.మరోవైపు, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి కూడా తమ తరఫున ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఎన్డీఏకు ఉన్న బలమైన సంఖ్యాబలం ముందు ప్రతిపక్ష అభ్యర్థి గెలుపు కష్టమేనని అర్థమవుతోంది.

# బీజేపీ ని అఫిడవిట్ అడగరేం?

(మొదటి పేజి తరువాయి)
ఎన్నికల సంఘం చర్యలపై ఎవరూ ఎటువంటి చర్యలకు పాల్పడకుండా పూర్తి స్థాయి రక్షణ కల్పించే చట్టాన్ని కేంద్రం మోడీ సారథ్యంలో తీసుకువచ్చింది. ఇది ఇసిని కాపాడే లోపాయికారి ఒప్పందం ఫలితం అని విమర్శించారు. తమ ఓటరు అధికార్ యాత్ర మొదటి రోజు ముగింపు సందర్భంగా ఆయన ఔరంగాబాద్‌లో మాట్లాడారు. సిఇసి వ్యాఖ్యలపై, అఫడవిట్ సమర్పించాలనే సవాలుపై స్పందించారు. తనను అఫిడవిట్ అడుగుతున్నారు . మరి బిజెపి నేతలు ఓట్ల అక్రమాల ఆరోపణలకు దిగితే వాటిపై ఎన్నికల సంఘం ఎందుకు స్పందించలేదని రాహుల్ ప్రశ్నించారు. బిజెపి అధికారం కోసం ఓట్ల చోరీ జరిగిందనేది నిజం. ఇసిని రక్షించేందుకు బిజెపి సర్కారు చట్టం తీసుకువచ్చిందనేది మరీ పచ్చి నిజం అని తేల్చిచెప్పారు. బిజెపికి ఓ న్యాయం, ఇతర పార్టీలకు మరో న్యాయం చేస్తూ అన్ని పార్టీలూ తమకు ఒక్కటే అని సిఇసి చెప్పడం ప్రజాస్వామ్యం పట్ల పరిహాసమే అన్నారు. తన చర్యలను సమర్థించుకునేందుకు ఎన్నికల సంఘం విలేకరులసమావేశం పెట్టింది. మంచిదే అయితే ఇందులోనూ అసత్యాలకు దిగారు కదా అని రాహుల్ విమర్శించారు.ఎన్నికల ప్రక్రియల సిసిటివి ఫుటేజ్‌ల నిబంధనల చట్టంలో ప్రభుత్వం ఎందుకు మార్పులు తలపెట్టిందని తాను ఈ విషయాన్ని సిఇసిని ప్రశ్నిస్తున్నానని చెప్పారు. సిసిటీవీ ఫుటేజ్‌లు చూపెట్టడకుండా ఇసికి రక్షణ కల్పించారు. ఎందుకంటే అవి వెలుగులోకి వస్తే బిజెపి అక్రమాలు బయటపడుతాయని, అధికారానికి గండి పడుతుందనే భయం అని విమర్శించారు. ఓట్ల చోరీ క్రమంలోనే ఇప్పుడు అప్పటి చట్టం గురించి కూడా జాతికి తెలియాల్సి ఉందన్నారు. దేశంలోని ఏ కోర్టులో కూడా ఎన్నికల సంఘం చర్యలపై వ్యాజ్యాలు దాఖలు కాకుండా చట్టం తీసుకురావడం అసాధారణమా కాదా? ఇది ఏ స్థాయి వివక్షత అని రాహుల్ నిలదీశారు. అమిత్ షా, మోడీలు సాగిస్తోన్న దేశ వ్యాప్త ఓట్ల చోరీకి ఎన్నికల సంఘం బాసటగా ఉన్నందునే , అందుకు స్పందనగా 2023 చట్టం వచ్చిందని రాహుల్ చెప్పారు. దీనితో పలు ఇంతకు ముందటి నిబంధనలు లేకుండా పొయ్యాయి. ఓట్ల కోసం బిజెపి ఆగడాలకు వత్తాసు పలికే ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించేందుకు వీలు లేకుండా పోయిందన్నారు. తమది అంబేద్కర్ రాజ్యాంగ రక్షణ పోరు, వారిది అధికార భద్రతా వెంపర్లాట అని విమర్శించారు. ఇందుకు ఎన్నికల సంఘం రక్షణ కవచం కావడం దారుణం అన్నారు. ఒక వ్యక్తి ఒక ఓటు కోసం కాంగ్రెస్ ఉద్యమం ఆగబోదన్నారు.

# ఈ దీపావళికి డబుల్ బోనస్

**జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు**

ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను, వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. "ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది" అని మోదీ అన్నారు.ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో... కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం18 ఆగస్టు 2025

# 63 అడుగుల మట్టి గణనాథుని విగ్రహాన్ని సందర్శించిన మధుయాష్కి గౌడ్..

## అందరూ పర్యావరణహితమైన మట్టి గణనాథులను ఏర్పాటు చేయాలని సూచన..



**ప్రజావినికిడి,(నాగోల్):**
వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని తిరంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగోల్ సమతాపురి కాలనీలో ఏర్పాటు చేస్తున్న 63 అడుగుల మట్టి గణనాథుని విగ్రహాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ ఆదివారం సందర్శించారు.19 ఏళ్లుగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ సహితమైన మట్టి గణనాథుని ఏర్పాటు చేయడం అందరికీ ఆదర్శమని ఈ సందర్భంగా మధుయాష్కి పేర్కొన్నారు. పకృతిని, పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు.రానున్న వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని అందరూ మట్టి గణపతిని ప్రతిష్టించి పూజలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్, నాయకులు కొండోజు శ్రీనివాస్,దాము మహేందర్ యాదవ్, రమేష్, నాగార్జున రెడ్డి,తిరంగా యూత్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలో నూతన పోచమ్మ ఆలయం లో విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్లు..



**ప్రజావినికిడి,(రంగా రెడ్డి):**రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పెట్ మున్సిపాలిటీ కేంద్రంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ ఆలయ పుననిర్మాణంలో భాగంగా నిన్న గణపతి పూజ,చండి హెూమం,యంత్ర ప్రతిష్ఠ ,నేడు అమ్మవారి కల్యాణం,అమ్మవారికి బోనాలు సమర్పించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని బోనాలు సమర్పించారు.అమ్మవారి కల్యాణంలో మాజీ స్థానిక కౌన్సిలర్ లు విద్యా విజేందర్ రెడ్డి,కృష్ణారెడ్డి,పసుల రాజేందర్ పాల్గొన్నారు.అమ్మవారి ఆశీస్సులు భక్తు లందరికి కలిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు అన్నారు.

# లేమూరు గ్రామంలో అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..





**ప్రజావినికిడి,(కందుకూరు):**
మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం లేమూరు గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన అమ్మవారి బోనాల ఉత్సవాలలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# 18 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ల రెండవ విడత శిక్షణ ప్రారంభం

## గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రజావినికిడి ,(హైదరాబాద్):**
రాష్ట్రంలో లైసెన్స్ డ్ సర్వేయర్ల సేవలను అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
ఇప్పటికే ఇందుకు సంబంధించి మొదటి విడత సర్వేయర్ల శిక్షణ పూర్తయిందని రెండవ విడత శిక్షణ 23 జిల్లా కేంద్రాల్లో ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.
అభ్యర్థులు ఆయా జిల్లాల్లో 18వ తేదీ ఉదయం 10 గంటల లోపు సర్వే విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కు రిపోర్ట్ చేయాలని సూచించారు.
లైసెన్స్ డ్ సర్వేయర్ల నియామకం పై ఆదివారంనాడు అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,
భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు



అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను గాంధీ జయంతి రోజునాటికి అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు.ఇందుకు సంబంధించి మే 26 నుంచి జూలై 26 వరకు 50 పనిదినాల్లో ఆయా జిల్లా కేంద్రాల్లో ఏడు వేల మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, గత నెల 28,29 తేదీల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించి ఫలితాలు ప్రకటించామని తెలిపారు.
ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణను కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు.
ఈ శిక్షణ పూర్తయిన వెంటనే వీరికి లైసెన్స్ జారీ చేయనున్నట్లు వెల్లడించారు.వీరి సేవలను పారదర్శకంగా నిర్వహించడానికి వీలుగా సర్వే మాన్యువల్ ను రూపొందించాలని అధికారులకు సూచించారు.
రెవెన్యూ,సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు.
గత పదేళ్లలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు.

# అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం..

# కాలుష్యాన్ని నివారిద్దాం..

## చింతల సురేందర్ యాదవ్..

**ప్రజావినికిడి,(నాగోల్):**
ఆదివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సహదేవ్ సింగ్ నగర్ లో కాలనీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, కేసిరెడ్డి బ్రహ్మానందరెడ్డి, ఆధ్వర్యంలో స్వచదానం పచ్చదనం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమాని ముఖ్యఅతిథిగాఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్విచ్చేశారు.అమ్మ పేరుతో మొక్కను నాటిన చింతల సురేందర్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను అమ్మ పేరిట ఒక మొక్క నాటాను,మీరు కూడా మీ అమ్మ కు గుర్తుగా ఒక మొక్కను నాటండి అని అన్నారు.
ఈ సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలి అంటే కచ్చితంగా కావలసింది స్వచ్ఛమైన గాలి,



స్వచ్ఛమైన నీరు. అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలి. అని ఆయన అన్నారు. అనంతరం కాలనీ సభ్యులు సురేందర్ యాదవ్ కు కాలనీ సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి కేశిరెడ్డి బ్రహ్మానందరెడ్డి కాలనీ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# మార్వాడీల జోలికి వెళ్తే ఖబర్దార్

## మార్వాడీలు ఈ దేశ పౌరులు

## ఈ దేశం లో ఎక్కడైనా నివసించే హక్కు మార్వాడీలకు ఉంది

## రోహింగ్యాల గురించి మాట్లాడే దమ్ము ఉందా

## బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఈ మద్యకాలంలో ఇద్దరు మనుషుల మధ్యన జరిగిన గొడవని రెండు వర్గాల మధ్య గొడవగా చిత్రీకరించి మార్వాడీ గొ బ్యాక్ అనీ హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చే ప్రయత్నం జరుగుతుంది అని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు,ఇటువంటివి తెలంగాణకే కాదు దేశానికి కూడా మంచిది కాదు అని మార్వాడీలు తెలంగాణ సమాజంలో భాగంగా కలిసి పోయారు.రాజ్యాంగం ప్రకారం ఈ దేశ పౌరులు



దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు అలాగే నచ్చిన వ్యాపారం చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది ఈరోజు కొత్తగా మార్వాడి గో బ్యాక్ అనే నినాదం తెలంగాణ సమాజానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా ఉంది కొంత మంది తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజల మధ్యలో గొడవలు పెట్టి హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చి పైశాచిక ఆనందం పొందాలని ఇదంతా చేస్తున్నారు. గతంలో కోమటోళ్లు సామాజిక స్మగ్లర్లు అని మాట్లాడి పుస్తకాలు రాసిన వల్లే ఈరోజు మార్వాడీలను నిందిస్తూ వాళ్లని చెడుగా చూసే ప్రయత్నం చేస్తున్నారు. అసలు ఇద్దరు వ్యక్తుల మధ్యలో జరిగిన గొడవని అంతటితో వదిలేయకుండా సమాజంలో అలజడి సృష్టిస్తున్నారు.తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర గుజరాత్ అలాగే రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అక్కడ వ్యాపారాలు చేసుకోవడం లేదా అదే విధంగా మార్వాడిలు ఇక్కడ వ్యాపారం చేసుకుంటే తప్పేంటి అదే హిందూ సమాజం కులవృత్తులుగా భావించే మంగలి, ఆరెకటిక,చెప్పుల వ్యాపారం,వంటివృత్తులకు ఈరోజు అదే బంగ్లాదేశ్ నుంచి మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యాలు చేసుకోవడం లేదా వాళ్లను ఎదురించే దమ్ము మీకు ఉందా హిందూ సమాజం లో ఈ రకంగా వివక్షని సృష్టిస్తున్న వాళ్లను వదిలబోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం.గతంలో కోమటోళ్ళు సామాజిక స్మగ్లర్లు అన్న వల్లే ఈరోజు మార్వాడీ గో బ్యాక్ అనడం హాస్యాస్పదం అన్నారు.

# నేడు ఫ్రీ మెగా సర్జికల్ కరెక్షన్ హెల్త్ క్యాంప్ శిబిరం

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
హైదరాబాద్ సోమజీ గూడ రాజ్ భవన్‌లోని సంస్కృతి రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్ లో ఆగస్ట్ 18వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ %-%హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో డిసేబుల్ ట్రస్ట్, అగర్వాల్ సేవాదళ్%-%పిట్టి ట్రస్ట్, డాక్టర్ నారి చారిటబుల్ ట్రస్ట్,రవి హీలియోస్ హాస్పిటల్, వికలాంగుల నెట్‌వర్క్, వికలాంగుల హక్కుల సాధన సమితి, ఎఫ్ఈడీ,జన జాగృతి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఫ్రీ మెగా సర్జికల్ కరెక్షన్ హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన



దాసరి, ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ హాజరు కానున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భీమ్ రెడ్డి,డిసేబుల్ ట్రస్ట్ సీఈఓ డా.విజయ్ భాస్కర్,డా.కీర్తన యాదవ్(నారి ఫౌండేషన్),నల్గొండ శ్రీనివాస్ (వికలాంగుల చైర్మన్),కిరణ్ గుత్తికొండ (స్టేట్ ప్రెసిడెంట్%-%డిసేబుల్ రైట్స్),యశోభ, నాగభూషణ్,వేను సంయుక్తంగా కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ శిబిరంలో అందించబడే సేవలు వికలాంగులకు ఉచిత “శస్త్ర చికిత్సలు”
జనరల్ హెల్త్ చెకప్‌లు, డయాగ్నోస్టిక్ టెస్టులు, పోషకాహారం, కంటి పరీక్షలు–ఉచిత కళ్లజోడు పంపిణీ, దంత పరీక్షలు, క్యాలిపర్స్,వీల్ చైర్స్, ఎలక్ట్రిక్ మోటార్ వాహనాల పంపిణీ ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.

# సంగ్రం ను సన్మానించిన టాకూర్ రాజ్ కుమార్ సింగ్ (మోను),ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహన్

**ప్రజావినికిడి,(కొత్తపేట): ప్రతినిధి,ఆగస్టు,17**
కొత్తపేట్ డివిజన్ బిజెపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా సంగ్రం ఎన్నికైన సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రాజ్ కుమార్ (మోను) ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహన్ ఆదివారం నాడు ఎంతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సంగరం కు ఈ పదవి రావడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.ఈ పదవి తనకు అప్పగించిన డివిజన్ ప్రెసిడెంట్ మంచి రాజేష్ కుమార్, కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ బాధ్యతను సంగరం సక్రమంగా నిర్వర్తిస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి పదవులు ఎన్నో పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శేఖర్, నరసింహ యాదవ్, రింకు గౌర్,కపూర్, చరణ్,బొడ్డుపల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు.






# సర్దార్ పటేల్ యువజన సంఘం రావిరాల కమిటీ ఎన్నిక

### సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా పులియోజు వెంకటాచారి

### సర్దార్ పటేల్ యువజన సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తా





**ప్రజావినికిడి,(మహేశ్వరం):**
సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా పులియోజు వెంకటాచారి ని ఎన్నుకోవడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో
సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా పులియోజు వెంకటా చారి,ఉపాధ్యక్షుడుగా లింగం తిరుమలేష్ ,ప్రధాన కార్యదర్శి పాల్వాయి నవీన్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఉప్పునుతుల వెంకటేష్,కోశాధికారి లింగం వికాస్,సాంస్కృతిక కార్యదర్శి పాల్వాయి సత్యనారాయణ,ఉత్సవ కార్యదర్శి తూళ్ళు ఉదయ్ కర్ణ,కార్యనిర్వాహక కార్యదర్శి కందిరీగల విజయ్ కుమార్,క్రీడా కార్యదర్శి'కాసుల శివకుమార్,వ్యాయామ కార్యదర్శి గున్నాల మలేష,మీడియా కన్వీనర్ గున్నాల శ్రీనివాస్,భవనం ఇంచార్జి పోలెమోని వెంకటేష్,లోన్స్ ఇంచార్జి లింగం రాజు కుమార్,బహుమతుల ఇంచార్చి కాసుల అనిల్,కార్యవర్గ సభ్యులు కర్రె శ్రీకాంత్,యేరుకల హరిప్రసాద్,అనేమోని అకిల్ లింగం వేణు,ఉప్పునుతుల దినేష్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటాచారి మాట్లాడుతూ సర్దార్ పటేల్ యువజన సంఘం 1984 లో ప్రారంభ మైందని వ్యవస్థాపకులు నోముల దామోదర్ 10 మందితో ప్రారంభమైన సంఘం నేడు 200 మందితో,ఒక ఎకరం క్రీడా మైదానం,ఒక వ్యాయామ శాల,క్రీడా సామగ్రి జిమ్,సమావేశాల హాల్ సదుపాయాలు ఉన్నాయని
అన్నారు.పులియోజు వెంకటా చారి 8వ అధ్యక్షునిగా 15-8-25న ఎన్నుకో పడ్డారు.ముచ్చటగా 3వ సారీ అధ్యక్ష పదనిని ఎన్నికయ్యారు.అపారమైన అనుభవం,రాజకీయ చతురత అడ్మినిస్ట్రేషన్, నిర్వహణ,ఓపిక,సహనం,సమన్వయ బావం, విధ్యావంతుడైన సోషల్ సర్వీస్ మ్యాన్, సమస్యలు పరిష్కరించడంలో దిట్ట తన అనుభవంతో సర్దార్ పటేల్ యువజన సంఘం మరోసారి అభివృద్ధిలో దూసుకుపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

### యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహణ


### దాదాపు 100 మంది విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్లు అందజేత

### విద్యార్థులు చదువుతోపాటు కరాటేలో రాణించాలి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని రామకృష్ణ థియేటర్లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.విద్యార్థులు తమ నేర్చుకున్న విద్యను ప్రదర్శించడంతోపాటు తమ యొక్క శరీర దృఢత్వాన్ని ప్రదర్శించారు.కటాస్ మరియు కుమితే ఎక్సర్సైజ్ వివిధ భాగాల్లో విద్యార్థులకు టెస్టు నిర్వహించడం జరిగింది.ఈ గ్రేడింగ్ టెస్ట్ లో దాదాపు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.షాద్ నగర్ విద్యార్థులతో పాటు శంషాబాద్ మామిడిపల్లి బ్రాంచ్ చెందిన విద్యార్థులు పాల్గొనడం జరిగింది. వివిధ విభాగాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బెల్టు మరియు సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.అనంతరం డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు కరాటే లో రాణించాలని అన్నారు.కరాటే వల్ల శారీరకంగా మానసికంగా ఎంతో ఉపయోగం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ మరియు సీనియర్ కరాటే మాస్టర్ నరేందర్ నాయక్, ఉత్తేజ్,గోపి,వినయ్,
రాహుల్,శ్రీను,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇలా సీజ్ అలా ఓపెన్



## అధికారులు ఎంత చెప్పినా డోంట్ కేర్ అంటున్న శివలింగం

**చదివింది ఆయుర్వేదం చేసేది అల్లోపతి వైద్యం..**

**అల్లోపతి వైద్యం చేయొద్దు అని అధికారలు చెప్పిన "డోంట్ కేర్" నేను మాత్రం అల్లోపతి మందులే ఇస్తా..**

**పర్మిషన్ లేదని క్లినిక్ సీజ్.. ఎవరు పట్టించుకుంటారులే అని ఓపెన్..**

**అన్నీ తెలిసిన అధికారుల మౌనం ఎందుకు**

**క్లినిక్ సీజ్ నిజమే కానీ నామమాత్రపు అనుమతితో ఓపెన్ చేశాడు అంటున్న అధికారులు..**

**అధికారుల అండతో దర్జాగా ఓపెన్ చేసిన లక్ష్మీ ప్రసన్న క్లినిక్..**



**ప్రజావినికిడి(షాద్ నగర్):**
షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదర్ గూడ మండలంలో అర్హతకు మించి వైద్యం చేస్తున్నాడని గత నెల అనగా జూన్ 25న లక్ష్మీ ప్రసన్న క్లినిక్ ను మీడియా కథనాలకు స్పందించి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయలక్ష్మి తనిఖీలు నిర్వహించి లక్ష్మీ ప్రసన్న క్లినిక్ ని సీజ్ చేయడం జరిగింది. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ,ఎవరి విద్యార్హతకు తగినట్టుగా వారు అదే ప్రాక్టీస్ చేయాలని హెూమియోపతి చదివినవారు హెూమియోపతి ప్రాక్టీస్ చేయాలని అలోపతి చదివిన వాళ్ళు అలోపతి ప్రాక్టీస్ చేయాలని లక్ష్మీ ప్రసన్న క్లినిక్ అనే పేరుతో నడుపుతున్న క్లినిక్ ఎలాంటి అనుమతులు లేవని సర్టిఫికెట్ ఒక్క డాక్టర్ది చూపించి శివలింగం అనే వ్యక్తి వైద్యం చేయడం జరుగుతుందని శివలింగం క్లినిక్ ఎలాంటి అనుమతులు లేవు కాబట్టి ఆ క్లినిక్ ని సీజ్ చేయడం జరిగిందని ఆమె గతంలో తెలియజేశారు. దాంతోపాటుగా అర్హతలు



రిజిస్ట్రేషన్లు లేకుండా ఏవైనా క్లినిక్ లు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వాటిని కచ్చితంగా తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని కూడా తెలియజేశారు.
అయితే ఆ విషయాన్ని మరిచి డాక్టర్ శివలింగం యొక్క లక్ష్మీ ప్రసన్న క్లినిక్ అనుమతులు లేవని సీజ్ చేశారు.డాక్టర్ శివలింగం అధికారులు దగ్గర అనుమతి తీసుకున్నట్టు ఉంటే ఏ ప్రతిపాదికన తీసుకున్నాడు.ఆయన చేయవలసిన వైద్యం ఏంటి? చేస్తున్న వైద్యం ఏంటి? ఆయన చదివింది హెూమియోపతి అయినప్పటికీ రోగులకు మళ్ళీ అల్లోపతి వైద్యాన్ని చేస్తున్నాడు.ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు మాత్రం ఆయన వేరే డాక్టర్లను పెట్టుకుని ట్రీట్మెంట్ చేయిస్తున్నాడు అంటూ లక్ష్మీ ప్రసన్న క్లినిక్ కు మద్దతు తెలియజేస్తున్నారు.
ఎవరి పేరు మీద అయితే అనుమతి తీసుకుంటే మరి వైద్యం చేయాల్సింది కూడా అతనే కదా మరి శివలింగం ఎలా వైద్యం చేస్తాడు.అని కొందరు ఆరోపిస్తున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం

# భారతీయునిగా పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యత..

**స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మోడీ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావు..**

**ఎందరో మహానుభావులు దేశం కోసం ప్రాణాలర్పించారు.. కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ ఇబ్రహీం..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**స్వాతంత్ర దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి మోడీ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావంటూ,దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చే విషయంలో ఎంతోమంది నాయకులు,అదేవిధంగా ఎంతోమంది మహానుభావులు తమ ప్రాణాలను క్షణం కూడా ఆలోచించకుండా తృణప్రాయంగా వదిలేసినారని, అలాంటి మహానుభావులను స్మరించకుండా విస్మరించడం ఒక్క మోడీకే చెల్లిందని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన ప్రసంగంలో ఆర్ఎస్ఎస్ గురించి గొప్పగా చెప్పడం సరైంది కాదని,కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వాక్యాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ,79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ



చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ ఇబ్రహీం విమర్శించారు.ఢిల్లీ ఎర్రకోటపై ప్రసంగిస్తూ ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ గురించి గొప్పగా చెప్పడం సరికాదని,భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేశారని, వారిని మర్చిపోయి తన ఘనతలను చెప్పుకోవడం, ఆర్ఎస్ఎస్ ను పొగడడం తగదని ఆయన పేర్కొన్నారు. ?దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకులను విస్మరించడం సరైనది కాదని,భారతదేశంలోని కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సరికాదని,స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం భారతీయులుగా పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యతని మహమ్మద్ ఇబ్రహీం అన్నారు.

## జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులపై

# ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ఆగ్రహం..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఆదివారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని మధురపురి కాలనీ వర్తకులువ్ కోరిక మేరకు అక్కడ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ చే కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా అక్కడ వ్యాపారం చేసుకునే వర్తకులు మాట్లాడుతూ ఇట్టి గల్లీ నందు దాదాపు 45 రోజుల క్రితం నూతన రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం రోడ్డు తవ్వడం జరిగింది అని ఇప్పడికి కూడా ఎక్కడ ఉన్న పనులు



అక్కడే ఉండడం వల్ల వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము అని తెలిపారు.అలాగే అట్టి రోడ్డు పనుల నేపథ్యంలో తవ్విన రోడ్డు స్థలంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక డ్రైనేజీ పొంగిపొర్లుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.కావున పరిష్కారం చూపాలని కోరారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి స్థానిక జిహెచ్ఎంసిఅదేవిధంగా వాటర్ వర్క్స్ అధికారులచే ఫోన్లో మాట్లాడి వెంటనే అట్టి సమస్యలు పరిష్కారం చేయాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక్కడ నిత్యం వందల మంది రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరికాదని అన్నారు.రెండు,మూడు రోజుల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరిగుపరచి అనంతరం రోడ్డు వేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,రవిచారి,కె.సుధీర్ గౌడ్,వీక్కీ,ప్రదీప్,విజయ,సాయినాధ్,సాయి కిరణ్,లక్ష్మణ్,కృష్ణ,వర్షిత్,భాస్కర్ స్థానిక వ్యాపారులుతదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కుట్రలు

**సిద్దిపేట ఆగస్ట్17,ప్రజావినికిడి**
కాళేశ్వరం మో టార్లు ఆన్ చేస్తారా.. లేకుంటే లక్షలాది రైతులతో కలి సి వెళ్లి మమ్మల్ని ఆన్ చేసుకోమంటారా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కాంగ్రె స్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. సీఎం రేవం త్ రెడ్డి నేరపూరిత నిర్ణయాలతో నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుందన్నారు. బిఆర్ఎస్‌పై బురద చల్లడానికే కాళేశ్వరం మోటార్లను ఆన్ చేయడం లేదని మండిపడ్డారు. రాజకీయాలు మాని రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాల ని సూచించారు. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి ప్రాజెక్టులను నింపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలే ము ఖ్యంగా మారాయన్నారు.కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యిలాగా కాళేశ్వరం ప్రాజెక్టు ఉంటే ఈ ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి వదిలి పడావుపెడుతుందన్నారు.నంది మేడారంలో బటన్ నొక్కితే రోజుకి రెండు టీఎంసీల నీళ్లు వస్తాయన్నారు. నీళ్ల విలువ రైతులకు తెలుస్తుంది కానీ రేవంత్ రె డ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు తెలియదన్నారు. కెసిఆర్ రైతుబిడ్డ కాబట్టే నీటి విలువ తెలిసి ప్రతి నీటి బొట్టును వృధా చేయకుండా ప్రాజెక్టులు కట్టి ఒడిసిపట్టారని గుర్తు చేశారు.కృష్ణా,గోదావరి నీళ్లు సముద్రం పాలైతుంటే రేవంత్ రెడ్డి కళ్లప్పగించి చూస్తున్నాడని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని చెప్పిన అబద్ధాన్ని



నిజం చేసేందుకే కాంగ్రెస్ సర్కార్ మోటార్లను ఆన్ చేయకుండా కుట్రలు చేస్తుందన్నారు.

## గణేష్ మండపాల వివరాలను పోలీసు శాఖ

# ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలి

**- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల ఆగస్ట్17,ప్రజావినికిడి**
వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ లో నమోదు చేసుకోవాలని,ఈ సమాచారం ద్వారా పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు **http://policeportal.tspolice.gov.in** అనే సైట్ లో వివరాలు పొందు పరచి,అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ లో అందించాలని సూచించారు. అదేవిధంగా గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, మండపాలకు



పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలని షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల్లో గాని శోభాయాత్రలో గాని డీజే బాక్స్ లను ఏర్పాటు చేయరాదు.విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం. మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమలు నిర్వహించేటప్పుడు పోలీసు వారికి ముందుగానే సమాచారం అందించాలని, తద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీస్ శాఖ జాగ్రత్త వహిస్తుందని, మండపాల నిర్వహకుల, ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలను ఫోన్ నెంబర్లతో సహా సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సూచించారు.గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం,శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా నినాదాలు చేయకూడదని, శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధమని ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు.

# అంకితభావంతో పనిచేసినవారికి గుర్తింపు

**-ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఆర్ఎస్‌లో ముందంజ**

**- ఎంఈఓ నర్సింగ్ రావుకు పీఆర్‌టీయూ నేతల సన్మానం**

**- మండల అధ్యక్షుడు పోల నవీన్ కుమార్**



**పెద్దేముల్, ఆగస్ట్17,ప్రజావినికిడి** అంకిత భావంతో పని చేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పోల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా ఉత్తమ ఎంఈఓగా ఎన్నికైన నర్సింగ్ రావును పీఆర్‌టీయూ సంఘం తరఫున శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్, వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విధుల పట్ల అంకితభావంతో నిక్కచ్చిగా పనిచేసే ప్రతి ఒక్కరిని ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు. మండలంలో ఎంఈఓ నర్సింగ్ రావు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇందుకు నిదర్శనంగా ఉన్నతాధికారులు నర్సింగ్ రావు సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఎంఈఓగా ఎంపిక చేశారని చెప్పారు. ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఆర్ఎస్‌లో మండలాన్ని ముందంజలో ఉండేలా కృషి చేశారని చెప్పారు. ఉత్తమ ఎంఈఓగా ఎంపిక కావడం హర్షనీయమని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గద్దె గోపాల్, నాయకులు శ్రీనివాస్, గంజి బందెప్ప, శివకుమార్, సురేష్, శివ కుమార్, గోపికృష్ణ, రమేష్, విజయ నర్సింహులు, బీరప్ప, వెంకట్ రాములు రవీందర్ రెడ్డి, రమణ రావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితం పై విరక్తి చెంది

# బావిలో దూకి మహిళా ఆత్మహత్య

**పెద్దపల్లి ఆగస్ట్17,ప్రజావినికిడి**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చల్లా రాజమ్మ,( 78 )అనే ఆమె గత కొన్ని సంవత్సరాలుగా బీపీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, అదే క్రమంలో ఆమె ఇట్టి వ్యాధి. కారణంగా మనసికంగా కృంగి పోయి తన జీవితం పై విరక్తి చెంది, శనివారం మధ్యాహ్నం ఆమె తన ఇంటికి సమీపంలో ఉన్న ఒక చేద బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదని ఆమె కొడుకు చల్లా గంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## రెజాంగ్లా రజ్ కలశ యాత్ర ను

# విజయవంతం చేయండి

**యాదవ శౌర్యానికి నివాళి - దేశభక్తికి నిదర్శనం**

**పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకుల పిలుపు**

**పెద్దపల్లి ఆగస్ట్17,ప్రజావినికిడి**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జిల్లా యాదవ సంఘము అధ్యక్షులు మేకల మల్లేశం మారం తిరుపతి సంధినేని రాజేందర్ ఓదెలు యాదవ్ లు మాట్లాడుతూ 1962 లో భారత-చైనా యుద్ధంలో 3000 మంది చైనా సైనికులను ఎదుర్కొని 1400 మందిని మట్టుబెట్టి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన 114 మంది యాదవ వీరయోధుల స్మరణార్థంగా అహిర్ యాదవ్ రెజిమెంట్ స్థాపన కోసం బీహార్ నుండి యాత్ర ను ప్రారంభించారు ఈ యాత్ర 122 రోజుల కలశ యాత్ర ఇప్పటికే 28 రాష్ట్రాలు దాటి ఆగస్టు 9న నారాయణపేట వద్ద తెలంగాణలోకి ప్రవేశించింది ఇందులో భాగంగా సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కు చేరుకుంటుంది దుబ్బపల్లి నుండి ర్యాలీ పెద్దపల్లి పట్టణ కమాన్ మీదుగా జండా చౌరస్తా కు చేరుకుంటుంది జండా చౌరస్తా వద్ద యుద్ధ వీరుల కలశానికి ఘన నివాళు లు అర్పించి అనంతరం జండా చౌరస్తా నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ఉంటుంది కావున యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో యాదవ సంఘము జిల్లా ఉపాధ్యక్షులు దారబోయిన నరసింహ సిలారపు పర్వతాలు ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, జంగ మహేందర్, బత్తిని లక్ష్మణ్ యూత్ జిల్లా అధ్యక్షులు అట్ల సాగర్ యూత్ ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## హక్కుల సాధనకై ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- చెన్నూరి సమ్మయ్య, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు**



**మంచిర్యాలఆగస్ట్17,ప్రజావినికిడి**
నిరుపేదల హక్కుల సాధన కోసం మందకృష్ణ మాదిగ పోరాటంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములై ఆయన వెంట నడవాలని మంచిర్యాల జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య చెన్నూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు. ఈ నెల 20న చెన్నూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న నియోజకవర్గ సదస్సులో పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ పాల్గొంటున్నారని, వికలాంగులు, వితంతువులు, వృద్ధుల పెంక్షన్ల పెంపుతో పాటు నిరుపేదల హక్కుల సాధనే ప్రధాన లక్ష్యంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడుతున్నాడని, కావున ప్రతీ ఒక్కరూ ఆయనకు అండగా నిలిచి హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని చెన్నూరు సమ్మయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ చెన్నూరు ఇంచార్జ్ జీడీ సారంగం మాదిగ, కోటపల్లి మండల ఇంచార్జ్ రాసపాక మల్లేష్ మాదిగ, చాకినారపు మల్లేష్ మాదిగ, చెన్నూరి శ్రీనివాస్ మాదిగ, వేముల రమేష్ మాదిగ, తగరం చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల తర్వాత పేద ప్రజల్లో ఆనందం








**రాయికల్ఆగస్ట్17,ప్రజావినికిడి** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ తెలంగాణలో పదేళ్ల తర్వాత గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద ప్రజల్లో ఆనందం కనిపిస్తుందని మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండలం లచ్చక్కపేట గ్రామానికి చెందిన దారు తిరుపతికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆదివారం ఆయన భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాట్లవాయి గ్రామస్థులు ఎమ్మెల్యే సంజయ్ కు కృతజ్ఞతలు

**రాయికల్ ఆగస్ట్17,ప్రజావినికిడి**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామస్థులు, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి, గ్రామంలోని హనుమాన్ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి, రూ. 1,75,000 బకాయి బిల్లు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఆకుల మల్లేశం, బియ్యాల వేంకటేశ్వరరావు, కమిటీ అధ్యక్షుడు చెట్పల్లి రాజు, రామచంద్రం, గంగారెడ్డి, గంగాధర్, తదితరులుపాల్గొన్నారు.




## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నలువాల తిరుపతి



**జగిత్యాలఆగస్ట్17,ప్రజావినికిడి** భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నలువాల తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గత 25 ఏళ్లు గా బిజెపి లో క్రమశిక్షణ కలిగిన కార్యకర్త గా గుర్తింపుతో మండల యువమోర్చ, కరీంనగర్ జిల్లా యువమోర్చ ఉపాధ్యక్షులు గా, బిజెపి మండల అధ్యక్షుడిగా, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి గా సమర్థవంతంగా భాధ్యతలను నిర్వహించి, పార్టీ అభివృద్ధికి నలువాల తిరుపతి కృషిచేసిన నేపథ్యంలోనే తిరుపతి ని బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్య నారాయణరావు, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు లకు ధన్యవాదాలు తెలిపారు.

# నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం




/హైదరాబాద్: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వారం రోజులుగా రాష్ట్రం లో కుండపోతగా వర్షాలు కురిసాయి. ఈ వర్షాలు కొంత తగ్గుముఖం పట్టాయని రా ష్ట్ర ప్రజలు ఊరిపి పీల్చుకునేలోపే వాతావరణ శాఖ మరొక అలర్ట్ ఇచ్చింది. సోమవారం బంగాళాఖాతంలో మరో అల్పపీడ నం ఏర్పడనుందని దీంతో రాష్ట్రంలో మరో రెండు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ మేరకు సోమవారం రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని రెడ్ అలర్ట్ ఇవ్వగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, హన్మకొండ, కామారెడ్డి, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. కాగా, ఆదివారం మెదక్ జిల్లా, ఎల్దుర్తి మండలం, దామరంచ గ్రామంలో అత్యధికంగా 103.3 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు, వాతావరణ శాఖ వెల్లడించింది.

# వార్ - 2 చిత్రం విడుదల చెయ్యనివ్వనంటూ

# ఎమ్మెల్యే దగ్గుపాటి ఆడియో వైరల్



- జూనియర్ ఎన్టీఆర్ చిత్రం పై వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన దగ్గుపాటి
- దగ్గుపాటి ఇంటి ముందు ఎన్.టి.ఆర్ అభిమానులు రచ్చ రచ్చ
- ఎమ్మెల్యే ఫ్లెక్సీలు చింపిన ఎన్టీఆర్ అభిమానులు










**అనంతపురం ఆగస్ట్17,ప్రజావినికిడి**
వార్ - 2 సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నోరు పారేసుకున్న ఆడే ఒకటి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. వార్ - 2 సినిమా రావాలని ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు గుత్తా ధనంజయ నాయుడు ఫోన్ చేయగా ... ఆయనతో మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ ను దగ్గుపాటి ప్రసాద్ బండ బూతులు తిట్టాడని ఒక ఆడియో వైరల్ అవుతుంది. ఈ ఆడియో విన్న జూనియర్ ఎన్టీఆర్ అభిమాని ఎవరికైనా రక్తం మరుగుతుంది. అందుకే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై మండిపడుతున్నారు. అందులో భాగంగానే ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మెల్యే ఇంటి ముందు ఎన్.టి.ఆర్ అభిమానులు ఆందోళన చేపట్టారు. జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ - 2 చిత్రం విడుదల చెయ్యనివ్వనంటూ ఎమ్మెల్యే దగ్గుబాటి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి అంటూ ఆందోళన చేశారు. ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలంటూ వారు డిమాండ్ చేశారు. తాము ఎన్టీఆర్ అభిమానులుగా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించామని పోలీసులతో అభిమానులు వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్యే ఎన్టీఆర్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు. వెంటనే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన విరమించేది లేదని హెచ్చరించారు. అనంతరం పోలీసులు అభిమానులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్ అంటూ దగ్గుబాటి ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే దగ్గుపాటి ఫ్లెక్సీలను అభిమానులు చింపేశారు. అర్బన్ ఎమ్మెల్యే ఇంటి ముందు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

**హైదరాబాద్: ఆగస్ట్17,ప్రజావినికిడి**
రాష్ట్రానికి కేటాయించిన విధంగా యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. యూరియా కేటాయింపులు, సరఫరా అంశంపై కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న తప్పులను కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఆగస్టు నెలాఖరులో నాలుగు నౌకల ద్వారా వచ్చే యూరియాలో ప్రతి నౌక నుంచి అదనంగా 20 వేలు టన్నుల యూరియాను కేటాయించాలని కేంద్రానికి మంత్రి తు మ్మల విజ్ఞప్తి చేశారు. ఆదివారం సచివాలయంలో రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి రాష్ట్రం లో యూరియా పరిస్థితిని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి సీజన్‌కు ముందే ఎరువులను కేటాయింపులు చేస్తుందని, అందులోభాగంగా తెలంగాణకు కూడా యూరియాతో కలిపి ఐదు రకాల ఎరువులను కేంద్రం కేటాయించిందని తెలిపారు. అందులో యూరియా 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, డిఎపి, కాంప్లెక్స్, ఎంవోపి,
ఎస్ఎస్‌పి కలిపి మొత్తం 13.95 మెట్రిక్ టన్నుల మేరకు ఉన్నట్లు వివరించారు. ప్రస్తుత సీజన్ ప్రారంభానికి ముందు రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయింపులు జరిగినట్లు తెలిపారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ కేంద్రం కేటాయించిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటి వరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసిందని, దీంతో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఏర్పండిందని తెలిపారు. ఎప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేటాయించిన 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో స్వదేశీ యూరియా 4.34 లక్షల మెట్రిక్ టన్నులు, దిగుమతి యూరియా 3.96 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇందులో స్వదేశీ యూరియాలో 3.27 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, దిగుమతి యూరియాలో 2.05 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా సరఫరా అయ్యినట్లు మంత్రి తుమ్మల గణాంకాలను



అధికారులకు వివరించారు.

## పార్లమెంటులో నిలదీయండి

రాష్ట్రంలో యూరియా కొరత విషయాన్ని పార్లమెంటు ఉభయ సభల్లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ ఎంపీలను కోరారు. రాష్ట్రంలో యూరియా కొరత సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఆయన రాష్ట్ర ఎంపీలను కోరారు. ఈ ఏడాది వానాకాలం సీజన్ లో రైతులు యూరియా కొరతను ఎదుర్కొంటున్న పరిస్థితులను గుర్తించి పార్లమెంటులో ఆందోళన చేయాలని సూచించారు. కేటాయింపుల ప్రకారం పూర్తిస్థాయిలో యూరియా రాష్ట్రానికి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## రామగుండం ఫెర్టిలైజర్స్ లోటు

స్వదేశీ యూరియాలో ప్రధానంగా రాష్ట్రానికి రామగుండం ఫెర్టిలైజర్స్ కంపెనీ(ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి సరఫరా కావాల్సి ఉండగా, ఎప్రిల్ నుంచి ఆగస్టు వరకు 145 పనిదినాలకు గాను, 78 రోజుల పాటు రామగుండం ఫెర్టిలైజర్స్ లో ఉత్పత్తి జరగకపోవడం వల్ల రాష్ట్రానికి సరఫరా కావాల్సిన యూరియాలో పెద్ద లోటు ఏర్పడిందన్నారు. అంతేకాకుండా దిగుమతి ద్వారా సరఫరా కావాల్సిన యూరియాలో కొన్ని నెలలలో కొన్ని కంపెనీలు రాష్ట్రానికి సరఫరాలే చేయలేదని మంత్రి తెలిపారు.

## రాజకీయం చేస్తున్నారు

రాష్ట్రానికి రావాల్సిన యూరియా గణాంకాలు గుర్తించకుండా రాష్ట్ర బిజెపి నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి తుమ్మల మండిపడ్డారు. అవే లెక్కలతో రాష్ట్రం నుంచి తాను, వ్యవసాయ శాఖ అధికారులు కేంద్ర మంత్రి జెపి నడ్డా, కేంద్ర వ్యవసాయశాఖ అధికారులకు ఎన్నిసార్లు లేఖల ద్వారా సమస్యను వివరించినా పట్టించుకోకపోవడం గర్హనీయమన్నారు. యూరియా కొరత సమస్య బిజెపి పాలిత ప్రాంతాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బిహార్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో కూడా ఉందన్నారు.

యూరియా అమ్మకాలు అధికం

ఈసారి సీజన్ ముందుస్తుగా ప్రారంభంకావడం, మొక్కజొన్న లాంటి పంటలు అధికంగా సాగు చేయడం వల్ల గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం యూరియా అమ్మకాలు అధికంగా జరిగినట్లు గుర్తించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ముఖ్యంగా నల్లగొండ, గద్వాల, కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి లాంటి జిల్లాలలో గత సంవత్సరంతో పోలిస్తే అధికంగా అమ్మకాలు జరిగాయన్నారు.

## పక్కదారి పట్టకుండా టాస్క్ ఫోర్స్ నిఘా

రాష్ట్రంలో యూరియాను వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు మళ్లించకుండా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఎవరైనా యూరియాను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో వ్యవసాయశాఖ కార్యదర్శి సోమవారం సమీక్ష నిర్వహించాలని మంత్రి సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి గారు, హాకా ఎండి చంద్రశేఖర్, మార్క్ ఫెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి , ఆగ్రోస్ ఎండి రాములు తదితరులు పాల్గొన్నారు.



## తాలిపేరు ప్రాజెక్టు ఆరు గేట్లు ఎత్తివేత

మండల పరిధిలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టుకు ఆదివారం వరద ఉధృతి పెరగడంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన ఆరుగేట్లను మూడు గేట్లు 2 అడుగుల మేర, మూడు గేట్లు 3 అడుగుల మేర ఎత్తి 8651 సెక్కుల నీటిని దిగువకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 72.32 మీటర్లు ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణతోపాటు ఛత్తీస్గడ్ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి స్వల్పంగా పెరిగినట్లు తెలిపారు.

## యాదాద్రికి పోటెత్తిన భక్తులు



తెలంగాణ తిరుపతి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం, ఆదివారం సెలవు రోజు కావడంతో స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. ఆదివారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్యకల్యాణం, నిత్యబ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ, స్వర్ణపుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.స్వామి, అమ్మవార్ల శీఘ్రదర్శనం 4 గంటలు, అతిశీఘ్రదర్శనం 3 గంటల సమయం పట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు. యాదగిరిగుట్ట కొండపైన దర్శన క్యూలైన్లతో పాటు ప్రసాద విక్రయ కేంద్రం, శివాలయం, పలు కూడళ్లలో భక్తుల సందడి నెలకొంది. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారితో పాటు యాదాద్రి కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వచ్చే నెలలో ఆసియా కప్ మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వచ్చేస్తున్నాడు




టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వచ్చే నెలలో జరుగనున్న ఆసియా కప్ ఆడనున్నాడు. ఈ మేరకు అందుబాటులో ఉంటానని సెలెక్టర్లకు సమాచారం అందించినట్లు సమాచారం. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఆగస్టు 19న ముంబయిలో సమావేశమై ఆసియా కప్ కోసం 15 మందితో జట్టును ఎంపిక చేయనున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరుగనున్నది. ఈ సారి ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఆడుతానని బుమ్రా సెలెక్టర్లకు చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ వారం చివరలో సెలక్షన్ కమిటీ సభ్యులు సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. చివరిగా ఇంగ్లండ్‌తో టెస్టుల్లో..బుమ్రా చివరిసారిగా ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్టుల మ్యాచుల్లో మూడు మాత్రమే ఆడిన విషయం తెలిసింది. పని భారం నేపథ్యంలో కేవలం మూడు మ్యాచులు ఆడాడు. అండర్సన్-సచిన్ టెండూల్కర్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టుకు ముందు బుమ్రాను బీసీసీఐ రిలీజ్ చేసింది. ఇంగ్లండ్ పర్యటనలో తొలి టెస్ట్ ఆడిన బుమ్రాకు రెండో టెస్టులో విశ్రాంతి ఇచ్చారు. అనంతరం మూడు, నాలుగు టెస్టులకు అందుబాటులో ఉన్నాడు. ఓవల్ వేదికగా జరిగిన ఐదో టెస్టుకు దూరంగా ఉన్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో బుమ్రా మొత్తం 119.4 ఓవర్లు బౌలింగ్ చేసి రెండుసార్లు ఐదు వికెట్లు పడగొట్టాడు.చాలాకాలం తర్వాత టీ20లోకి బుమ్రా.చాలాకాలం తర్వాత టీ20 ఫార్మాట్‌లో కనిపించనున్నాడు. టీ20ల్లో ఎక్కువగా ఓవర్ల స్పెల్స్ వేయాల్సిన అవసరం ఉండదు. దాంతో ఏ మ్యాచ్‌లో విశ్రాంతి ఇవ్వాలో నిర్ణయించుకునే అవకాశం కూడా టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఉంటుంది. ఆసియా కప్ ప్రారంభానికి, చివరి మ్యాచ్ ఆడిన మ్యాచ్‌కు మధ్య బుమ్రాకు 40 రోజుల విరామం ఉంటుంది. గతేడాది టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో బుమ్రా భారత్ తరఫున చివరి మ్యాచ్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై భారత్ ఏడు పరుగుల తేడాతో గెలిచింది. ఆ మ్యాచ్‌లో మిస్టరీ బౌలర్ 18 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ముందస్తుగానే యూఏఈకి భారత్..ఆసియా కప్ కోసం భారత జట్టు త్వరలోనే యూఏఈ చేరుకోనున్నది. జట్టులోని చాలా మంది ఆటగాళ్లు ఎలాంటి ప్రాక్టీస్ మ్యాచ్ లేకుండానే ఆసియాకప్‌కి వెళ్లబోతున్నారు. దాంతో బెంగళూరులో స్వల్పకాలిక శిబిరం ఏర్పాటు చేయాలకుంటున్నారా? అని బీసీసీఐ టీమ్ మేనేజమెంట్‌ను కోరింది. అయితే, ఆటగాళ్లు పరిస్థితులకు అలవాటు పడటానికి కొంచెం ముందుగానే యుఏఈ చేరుకోవడం మంచిదని జట్టు యాజమాన్యం భావిస్తోంది. శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి బదులుగా, టోర్నమెంట్ ప్రారంభానికి ముందు వారు మంచి ప్రాక్టీస్ చేయగలిగితే జట్టు మూడు-నాలుగు రోజుల ముందుగానే యూఏఈకి వెళ్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# గాయాలపై గైడ్‌లైన్స్.. తీవ్రంగా గాయపడితేనే ప్లేయర్ మార్పు

**దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌ల్లో అమల్లోకి**
**షార్ట్ రన్, రిటైర్డ్ ఔట్‌లోనూ మార్పులు**
**బీసీసీఐ కొత్త మార్గదర్శకాలు విడుదల**



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) మార్పులకు శ్రీకారం చుట్టింది. రానున్న దేశవాళీ క్రికెట్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. ముఖ్యంగా ప్లేయర్ల గాయాలు, షార్ట్ రన్, రిటైర్డ్ ఔట్‌లపై స్పష్టమైన గైడ్‌లైన్స్‌ను శనివారం విడుదల చేసింది. ఇటీవల అండర్సన్-టెండూల్కర్ టెస్టు సిరీస్‌లో టీమ్ఇండియా వికెట్‌కీపర్ రిషబ్ పంత్, ఇంగ్లండ్ పేసర్ క్రిస్ వోక్స్ తీవ్ర గాయాల నేపథ్యంలో బోర్డు కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. 'సీరియస్ ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్' పేరిట తీసుకొచ్చిన కొత్త నిబంధన ప్రకారం మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఎవరైనా ప్లేయర్ తీవ్రంగా గాయపడితే ఆ స్థానాన్ని వేరే ప్లేయర్‌తో భర్తీ చేసే అవకాశం ఉంటుంది. దీనికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు తీసుకొచ్చింది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న అంపైర్ల సెమినార్‌లో తాజాగా తీసుకొచ్చిన నిబంధనలను బోర్డు వివరించింది. అయితే పరిమిత ఓవర్ల ఫార్మాట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ, విజయ్ హజారే వన్డే టోర్నీల్లో కాకుండా రెండు, మూడు రోజులు జరిగే టోర్నీల్లో ఈ నిబంధనలను అమల్లోకి తీసుకురానుంది. దీనికి తోడు రానున్న ఐపీఎల్ సీజన్‌లో ఈ నిబంధనలను అమలు చేస్తారా అన్నది తేలాల్సి ఉంది. ఈనెల 28 నుంచి దులీప్ ట్రోఫీతో దేశవాళీ సీజన్‌కు తెరలేవనుంది. ఈ నేపథ్యంలో కొత్త గైడ్‌లైన్స్ సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. ప్లేయర్ మార్పు ఇలా:బీసీసీఐ కొత్తగా తీసుకొచ్చిన 'సీరియస్ ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్' నిబంధన ప్రకారం పరిమిత ఓవర్ల ఫార్మాట్‌కు కాకుండా రెండు లేదా అంతకంటే ఎక్కువ రోజులు జరిగే మ్యాచ్‌లకే వర్తిస్తుంది. మ్యాచ్ జరుగుతున్న సమయంలో ప్లేయర్ మైదానంలోనే గాయపడాలి. ఎముక విరుగడం, తీవ్రంగా బెణకడం, బోన్ డిస్‌లొకేషన్ లాంటి గాయం తీవ్రత పైనే ప్లేయర్ మార్పు అనేది ఆధారపడి ఉంటుంది. సదరు ప్లేయర్‌కు అయిన గాయంతో అతను తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో లేకుండా ఉంటేనే ఆ స్థానంలో వేరే ప్లేయర్‌ను అనుమతిస్తారు. గాయపడ్డిన ప్లేయర్ స్థానంలో సరిగా అదే స్కిల్ సెట్ ఉన్న ప్లేయర్‌ను తీసుకొవచ్చు. రిప్లేస్‌మెంట్ కోసం జట్టు మేనేజర్..అంపైర్‌కు లేదా మ్యాచ్ రిఫరీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వైద్యుల సూచనలు అనుసరించి రిఫరీ నిర్ణయం తీసుకుంటాడు. రిప్లేస్‌మెంట్ వచ్చే ప్లేయర్ టాస్ వేసే సమయంలో సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ల జాబితా నుంచి మాత్రమే ఉండాలి. ఒకవేళ వికెట్‌కీపర్ గాయపడితే మాత్రం ఇందుకు మినహాయింపు ఉంటుంది.రిటైర్ అయితే ఔటే:బీసీసీఐ కొత్త మార్గదర్శకాల ప్రకారం బ్యాటర్ గాయం లేదా అనారోగ్య కారణాలతో కాకుండా వేరే విధంగా రిటైర్ అయితే ఇప్పటి నుంచి దాన్ని ఔట్‌గా పరిగణిస్తారు. సదరు బ్యాటర్‌కు తిరిగి బ్యాటింగ్ చేసే అవకాశమివ్వరు. ఈ నిబంధన వల్ల మ్యాచ్ మధ్యలో రిటైర్ కావడం వలన ప్రత్యర్థి జట్టును ఇబ్బంది పెట్టే దానికి దీంతో ఫుల్‌స్టాప్ పడనుంది.షార్ట్‌గ్రో మార్పులు:మ్యాచ్‌లో బ్యాటర్ పరుగు తీసే క్రమంలో ఉద్దేశపూర్వకంగా క్రీజును సరిగ్గా తాకకుండా పరుగు తీస్తే దాన్ని ఇప్పటి నుంచి పరిగణనలోకి తీసుకోరు. కొత్త నిబంధన ప్రకారం బ్యాటర్ చీటింగ్ చేసినట్లు భావిస్తే..ఫీల్డింగ్ టీమ్ కెప్టెన్ చెప్పిన దాన్ని అనుసరించి తర్వాత బంతికి స్ట్రయిక్ మారాల్సి ఉంటుంది. మరోవైపు ఒక వేళ బ్యాటర్ పరుగు మధ్యలోనే ఆపేస్తే అది ఉద్దేశపూర్వక తప్పిదం కాదని భావిస్తే.. ఈ నిబంధన వర్తించదు.

# హోరాహోరీగా వాలీబాల్ లీగ్



హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ వర్సిటీ వాలీబాల్ లీగ్ క్వాలిఫయర్ పోటీలు హోరాహోరీగా సాగాయి. శనివారం యూసుఫ్‌గూడ ఇండోర్ స్టేడియంలో జరిగిన క్వాలిఫయర్స్‌లో 32 బాలుర, 24 బాలికల జట్లు పోటీపడ్డాయి. ఇందులో గెలిచిన 12 బాలుర, 8 బాలికల జట్లు ప్రధాన పోటీలకు అర్హత సాధించాయి. ఈనెల 22 నుంచి 24 వరకు ఈ స్కూల్ లీగ్ జరుగనుంది. క్వాలిఫయర్స్ ముగింపు వేడుకల్లో హైదరాబాద్ బ్లాక‌హాక్స్ యజమాని అభిషేక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఒకప్పుడు జాతీయ వాలీబాల్ జట్టులో తెలుగు ప్లేయర్లు ఎక్కువగా ఉండేవారు. కానీ ఇప్పుడు ఆ సంఖ్య చాలా తగ్గింది. పాఠశాల స్థాయి నుంచే ప్రతిభావంతులను గుర్తించి జాతీయ స్థాయిలో సత్తాచాటే లక్ష్యంతో ఈ లీగ్‌ను మొదలుపెట్టాం. హైదరాబాద్‌కు త్వరలో మీరు ఆడుతారన్న నమ్మకం నాకు కల్గింది' అని అన్నారు.

# బాబర్, రిజ్వాన్‌పై వేటు పాక్ సారథిగా సల్మాన్ అఘా




ఫామ్‌లేమితో తంటాలు పడుతున్న పాకిస్థాన్ స్టార్ ఆటగాళ్లపై వేటు పడింది. ఆసియాకప్ కోసం ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించిన స్క్వాడ్‌లో మాజీ సారథులు బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్‌లకు చోటు దక్కలేదు. మెగా టోర్నీకి సమయం దగ్గరపడుతుండడంతో ఆదివారం సెలెక్టర్లు 17 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఈ ఎడిషన్‌కు సల్మాన్ అఘా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.సీనియర్లు బాబర్, రిజ్వాన్ బదులు ఫఖర్ జమాన్ సయీం ఆయూబ్, సహిబ్జదా ఫర్హాన్‌లు టాపార్డర్‌లో ఆడనున్నారు. ఇక పేస్ బౌలింగ్ యూనిట్‌ను షాహీన్ అఫ్రిది, హ్యారిస్ రవుఫ్, స్పిన్ దళానికి మహమ్మద్ నవాజ్ నడిపించనున్నారు. ఆసియా కప్ కంటే ముందు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గడ్డపై జరుగబోయే ముక్కోణపు సిరీస్‌లో పాక్ ఇదే స్క్వాడ్‌తో బరిలోకి దిగనుంది. ఆగస్టు 29న మొదలయ్యే ఈ టోర్నీలో ఆతిథ్య యూఏఈ, పాక్‌తో పాటు అఫ్గనిస్థాన్ పోటీపడనుంది. యూఏఈ గడ్డ మీద సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో చిరకాల ప్రత్యర్థులు సెప్టెంబర్ 14న దుబాయ్ వేదికగా తలపడనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌ను దృష్టిలో ఉంచుకొని స్క్వాడ్‌లో భారీ మార్పులు చేసింది పాకిస్థాన్ బోర్డు. టీ20 వరల్డ్ కప్ నుంచి వరుసగా విఫలమవుతున్న సీనియర్లు బాబర్ ఆజం, మహమ్మద్ రిజ్వాన్‌లను పక్కన పెట్టేసింది. నిలకడగా రాణిస్తున్న కుర్రాళ్లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆసియా కప్ స్క్వాడ్‌లోకి తీసుకుంది.పాకిస్థాన్ స్క్వాడ్ : సహిబ్జదా ఫర్హాన్, సయీం ఆయూబ్, ఫఖర్ జమాన్, మొహమ్మద్ హ్యారీస్ (వికెట్ కీపర్), సల్మాన్ అఘా (కెప్టెన్), హసన్ నవాజ్, ఖుష్‌దిల్ షా, ఫహీం అష్రఫ్, హుస్సేన్ తలాట్, మహమ్మద్ నవాజ్, అబ్రార్ అహ్మద్, సూఫీయాన్ మకీం, షాహీన్ అఫ్రీది, హారిస్ రవుఫ్, హసన్ అలీ, మహమ్మద్ వసీం, సల్మాన్ మిర్జా.

# రుణగ్రహీతలకు ఎస్బీఐ షాక్




గృహ రుణాలపై పావు శాతం వడ్డీ పెంపు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రుణ గ్రహీతలకు షాకిచ్చింది. నూతనంగా గృహ రుణాలను తీసుకునేవారికి అధికం భారం మోపుతున్నది. గృహ రుణాలపై వడ్డీరేటును పావు శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఈ నిర్ణయం ఈ నెల 1 నుంచి అమలులోకి వచ్చినట్టు పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో రుణ గ్రహీతల జేబులకు మరిన్ని చిల్లులు పడబోతున్నాయి. ప్రస్తుతం బ్యాంక్ గృహ రుణాలపై 7.50 శాతం నుంచి 8.70 శాతంగా ఆఫర్ చేస్తున్నది. గతంలో 7.50 శాతం నుంచి 8.45 శాతంగా ఉన్నది. తక్కువ సిబిల్ స్కోర్ ఉండేవారికి అధిక వడ్డీరేటుకు గృహ రుణాన్ని అందించనున్నది. ఈ వడ్డీరేట్ల పెంపు కొత్తగా తీసుకునే రుణాలకు మాత్రమే వర్తించనున్నదని, పాత వాటికి వర్తించదని బ్యాంక్ స్పష్టంచేసింది.ఆర్బీఐ వడ్డించకపోయినప్పటికీ రిజర్వుబ్యాంక్ తన పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ ఎస్బీఐ మాత్రం వడ్డీరేట్లను పెంచడం విశేషం. రెపోరేటును 5.55 శాతంగా ఉంచిన విషయం తెలిసిందే. ఎస్బీఐ తీసుకున్న నిర్ణయంతో ఇతర బ్యాంకులు కూడా గృహ రుణాలపై వడ్డీరేట్లను పెంచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓవర్‌డ్రాఫ్ట్ ఫెసిలిటీ కలిగిన గృహ రుణంపై వడ్డీరేటు 7.75 శాతం నుంచి 8.95 శాతంగా వసూలు చేస్తున్నది. అలాగే టాప్-అప్ రుణాలపై బ్యాంక్ 8 శాతం నుంచి 10.75 శాతం చొప్పున వడ్డీని వసూలు చేస్తున్నది.ఉదాహరణకు 20 ఏండ్ల కాలపరిమితితో రూ.30 లక్షల గృహ రుణం తీసుకునేవారు 8.45 శాతం వార్షిక వడ్డీతో రూ.25,830 ఈఎంఐలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ వడ్డీరేటు 8.70 శాతానికి పెంచడంతో ఈఎంఐ రూ.26,278కి చెల్లించాల్సివుంటుంది. అంటే నెలకు రూ.450 అదనంగా చెల్లించాల్సివుంటుంది. అంటే మొత్తం గృహ రుణంపై లక్ష రూపాయలు చెల్లించాలి. తక్కువ స్థాయి రుణాలతోపాటు రూ.50 లక్షలకు పైగా రుణాలు తీసుకున్న వారికి కూడా భారం పడనున్నది.యూనియన్ బ్యాంక్ కూడా..మరో ప్రభుత్వరంగ సంస్థ యూనియన్ బ్యాంక్ కూడా గృహ రుణాలపై వడ్డీరేటును పది బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో గతంలో 7.35 శాతంగా ఉన్న గృహ రుణాలపై వడ్డీరేటు 7.45 శాతానికి ఎగబాకింది.ఎంసీఎల్ఆర్‌ని తగ్గించిన పలు బ్యాంకులుఎస్బీఐ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ఒకవైపు గృహ రుణాలపై వడ్డీరేట్లను పెంచిన బ్యాంక్..మరోవైపు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండింగ్ బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేట్లను 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ నూతన రేట్లు శుక్రవారం నుంచి అమలులోకి వచ్చాయని పేర్కొంది. దీంతో ఒక్కరోజు, నెల కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటు 7.95 శాతం నుంచి 7.90 శాతానికి దించింది. అలాగే నెల రోజుల రుణాలపై వడ్డీరేటు 8.8 శాతం నుంచి 8.75 శాతానికి దించిన బ్యాంక్..రెండేండ్లు, మూడేండ్ల రుణాలపై రేటును 8.85 శాతం నుంచి 8.80 శాతానికి తగ్గించింది.ఎస్బీఐతోపాటు బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ), ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) కూడా ఎంసీఎల్ఆర్‌ని 35 బేసిస్ పాయింట్ల వరకు కోత పెట్టింది. దీంట్లో బీవోబీ ఎంసీఎల్ఆర్‌ని 35 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. దీంతో నెల రోజుల రుణాలపై వడ్డీరేటు 8.3 శాతం నుంచి 7.95 శాతానికి దించిన బ్యాంక్..ఆరు నెలల రుణాలపై రేటు 8.75 శాతం నుంచి 8.65 శాతానికి, ఏడాది రుణాలపై రేటును 8.8 శాతానికి తగ్గించింది. అంతకుముందు ఇది 8.9 శాతంగా ఉన్నది. అలాగే ఒక్కరోజు, మూడు నెలల రుణాలపై రేటును 15 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో రుణ రేటు 7.95 శాతానికి దిగొచ్చింది. దీంతోపాటు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ కూడా ఎంసీఎల్ఆర్‌ని 10 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఏడాది రుణాలపై వడ్డీరేటును 8.9 శాతానికి, ఆరు నెలల రుణాలపై రేటును 8.70 శాతానికి తగ్గించింది.అలాగే నెల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.3 శాతానికి, మూడు నెలల రుణాలపై రేటును 8.45 శాతానికి తగ్గించింది. మరో ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 10 బేసిస్ పాయింట్లు కోత పెట్టడంతో వడ్డీరేటు 8.90 శాతానికి తగ్గింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూన్ మధ్యకాలంలో రిజర్వుబ్యాంక్ రెపోరేటును 100 బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో ఈ ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకు అందించాలనే ఉద్దేశంతో బ్యాంకులు ఈ నిర్ణయం తీసుకున్నాయి.

# తగ్గనున్న బీమా ప్రీమియం జీఎస్టీని తగ్గించేయోచనలో కేంద్రం




న్యూఢిల్లీ, : జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర సర్కార్ తీసుకున్న కీలక నిర్ణయం సామాన్యులకు సైతం భారీ ఊరట లభించబోతున్నది. ఈ నిర్ణయంతో పలు రకాల ఉత్పత్తుల ధరలు తగ్గనుండటంతోపాటు బీమా పాలసీల ధరలు కూడా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న నరేంద్ర మోదీ సర్కార్..దీనిని 5 శాతానికి కుదించేయోచనలో ఉన్నది. దీంతో ఈ రెండు రకాల పాలసీలు తీసుకున్నవారికి ఆర్థిక ప్రయోజనాలు కలుగడంతోపాటు బీమా ప్రీమియం చెల్లింపులు తగ్గనున్నాయి.బీమా ప్రీమియంలపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించాలని బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి సూచించిన విషయం తెలిసిందే. 2047 నాటికి భారతీయులందరికి బీమా ఉండాలనే నినాదంతో ముందుకుసాగుతున్న ఐఆర్‌డీఏఐ.. ఈ జీఎస్టీ తగ్గింపు కొంతలో కొంత మేలు చేయనున్నది. బీమా ప్రీమియంపై జీఎస్టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించాలని సూచించింది.తగ్గిన బీమా వినిమయంబీమా పరిధిని మరింత విస్తరించడానికి కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు చేస్తున్న ప్రయోజనాలు బెడిసికొడుతున్నాయి. గతంలో నాలుగు శాతంగా ఉన్న బీమా వినిమయం 2023-24 ఆర్థిక సంవత్సరంలో 3.7 శాతానికి పరిమితమైంది. దీంట్లో నాన్-లైఫ్ వినిమయం ఒక్క శాతంగా ఉండగా, లైఫ్ ఇన్సూరెన్స్‌లు 3 శాతంగా నమోదయ్యాయి. 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.2, 101 కోట్ల జీఎస్టీని వసూలు చేసిన బీమా సంస్థలు..2023-24 నాటికి రూ.16,398 కోట్ల ఆదాయాన్ని వసూలు చేశాయి.

# కరిగిపోయిన విదేశీ నిల్వలు




న్యూఢిల్లీ, : విదేశీ నిల్వలు క్రమంగా కరిగిపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో మన కరెన్సీ బలహీనపడటంతో గతవారాంతం నాటికి విదేశీ మారకం నిల్వలు 9.3 బిలియన్ డాలర్లు తరిగిపోయాయని రిజర్వు బ్యాంక్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. దీంతో విదేశీ నిల్వలు 689 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అయినప్పటికీ దేశీయ 11 నెలల దిగుమతు లకు సరిపడా విదేశీ నిల్వలు ఉన్నాయి. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ తరిగి పోవడం ఇందుకు కారణమని తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న విలువ 581.607 బిలియన్ డాలర్లకు తగ్గాయి. అలాగే గోల్డ్ రిజర్వులు 1.706 బిలియన్ డాలర్లు కరిగిపోయి 83.99 8 బిలియన్ డాలర్లకు పరిమితమం అయ్యాయి.

# ఇన్వెస్టర్లకు అలర్ట్ వచ్చే వారం రానున్న ఐపీఓలు ఇవే




దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చింది. ఈసారి ఆగస్టు 18 నుంచి ప్రారంభమయ్యే వారంలో మార్కెట్‌లో చాలా కార్యకలాపాలు ఉంటాయి. ఎందుకంటే కొత్తగా 8లు రానున్నాయి. వీటిలో 5 మెయిన్‌బోర్డ్, 3 విభాగం నుంచి వస్తాయి. అలాగే మరో 6 కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి. వీటిలో 2 మెయిన్‌బోర్డ్, 4 విభాగంఉన్నాయి. ఆ కంపెనీల విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం

# జాన్వి ఆశలన్నీ దాని మీదే..!



శ్రీదేవి తనయురాలు జాన్వి కపూర్ ఇప్పటికే బాలీవుడ్ లో తన హవా కొనసాగిస్తుంది. ఐతే తన తల్లి లానే సౌత్ లో కూడా తన సత్తా చాటాలని చూస్తుంది అమ్మడు. ఈ క్రమంలోనే ఎన్టీఆర్ దేవరతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది జాన్వి. కొరటాల శివ డైరెక్షన్ లో తెరకెక్కిన ఆ సినిమాలో జాన్వి కపూర్ తంగం పాత్రలో నటించింది. సినిమాలో ఆమెకు ఉన్నవి చాలా తక్కువ సీన్స్. అందులోనే ఆమె గ్లామర్ షో తో మెప్పించింది. దేవర 1 కాదు దేవర 2 లో ఆమెకు మంచి స్కోప్ ఉందని టాక్. దేవర 2 క్యాన్సిల్.. ఐతే ఇప్పుడు పరిస్తితి చూస్తుంటే దేవర 2 దాదాపు క్యాన్సిల్ చేశారనే అంటున్నారు. దేవర 1 రిజల్ట్ కూడా ఆశించిన స్థాయిలో లేదు కాబట్టి దేవర 2 దాదాపు అటకెక్కించారని తెలుస్తుంది. ఐతే దేవర 2 మీద చాలా హొప్స్ పెట్టుకుంది జాన్వి. ఇప్పుడు అది క్యాన్సిల్ అయ్యింది. ఇక ప్రస్తుతం అమ్మడు చరణ్ తో పెద్ది సినిమా చేస్తుంది. ప్రస్తుతం ఆమెకున్న ఆప్షన్ అదొక్కటే. బుచ్చి బాబు సన డైరెక్షన్ లో తెరకెక్కుతున్న పెద్ది సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. దేవర తో టాలీవుడ్ లో స్టార్ రేంజ్ కి వెళ్లాలని అనుకున్న జాన్వి ఆశలు నెరవేరలేదు. అందుకే నెక్స్ట్ చేస్తున్న పెద్ది సినిమా మీద అమ్మడు అంచనాలు పెట్టుకుంది. ఎలాగు బుచ్చి బాబు ఉప్పెనలో హీరోయిన్ రోల్ ని బాగా రాసుకున్నాడు. పెద్ది కమర్షియల్ సినిమా అయినా కూడా జాన్వికి తగిన ప్రాధాన్యత ఉంటుందటజాన్వి కపూర్ పెద్ది లక్కీ మూవీ.. సో జాన్వి కపూర్ పెద్దినే తన లక్కీ మూవీగా భావిస్తుంది. తెలుగులో పెద్ది తర్వాత ఇంకా చాలా ప్లాన్స్ తోనే ఉందట అమ్మడు. అటు తమిళ్ లో కూడా సినిమాలు చేయాలని ఇంట్రెస్ట్ చూపిస్తుంది. ఐతే తమిళ్ మేకర్స్ మాత్రం జాన్విని తీసుకోవట్లేదు. జాన్వి కపూర్ అటు బాలీవుడ్ లో కూడా మంచి రోల్స్ చేయాలని చూస్తుంది. బీ టౌన్ ఆడియన్స్ ని తన గ్లామర్ తో ఆల్రెడీ బుట్టలో వేసుకున్న జాన్వి కపూర్ ఇక మీదట పర్ఫార్మెన్స్ స్కోప్ ఉన్న రోల్స్ కూడా చేసి మెప్పించాలని చూస్తుంది. సౌత్ లో పెద్ది తర్వాత మళ్లీ వరుస ఛాన్స్ లు ఆశిస్తున్న అమ్మడు అటు నార్త్, సౌత్ అనే తేడా లేకుండా అందరినీ ఆకట్టుకోవాలని చూస్తుంది.

# 'బిగ్‌బాస్-9' అగ్నిపరీక్ష.. ఆసక్తికరంగా ప్రోమో..

హైదరాబాద్: తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఇష్టపడే షోస్‌లో బిగ్‌బాస్ ఒకటి. ఇప్పటికే ఎనిమిది సీజన్లు పూర్తి చేసుకున్న ఈ రియాలిటీ షో.. తొమ్మిదో సీజన్ త్వరలో ప్రారంభం కానుంది. అయితే ఈ సీజన్‌లో సెలబ్రిటీలతో పాటు కామన్‌మ్యాన్‌కు కూడా పాల్గొనే అవకాశం ఉంటుందని ప్రకటించారు. దీంతో ఈ షోలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున సామాన్యులు ధరఖాస్తు చేసుకున్నారు. అయితే వీరిలో 45 మందిని ఎంపిక చేసి వాళ్లలో అగ్నిపరీక్ష అనే మరో ప్రోగ్రామ్ ద్వారా బిగ్‌బాస్ హౌస్‌లోకి వెళ్లే వాళ్లని ఫైనల్ చేస్తారు.

ఈ అగ్నిపరీక్షకు మాజీ బిగ్‌బాస్ (కంటెస్టెంట్‌లు అయినా.. అభిజిత్, బింధుమాధవి, నవదీప్‌లు జడ్జిలుగా వ్యవహరిస్తున్నారు. శ్రీముఖి ఈ షోకి యాంకర్. తాజాగా ఈ అగ్ని పరీక్ష ప్రోమోని విడుదల చేశారు. కంటెస్టెంట్‌లకు జడ్జిలకు మధ్య జరిగే సంభాషణలతో ప్రోమో ఆసక్తికరంగా సాగింది. ఇక ఆగస్టు 22 నుంచి ఈ అగ్నిపరీక్ష పోటీలకు సంబంధించిన ఎపిసోడ్స్ ప్రసారం కానున్నాయి. ప్రముఖ ఒటిటి సంస్థ జియో హాట్‌స్టార్‌లో ఈ ఎపిసోడ్స్ స్ట్రీమింగ్ అవుతాయి.




# మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సుందరకాండ'

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ సుందరకాండ. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో హీరో నారా రోహిత్ మాట్లాడుతూ "మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఫ్యామిలీ అంతా కలిసి వెళ్లి ఈ సినిమాను చూడొచ్చు. సినిమా మొదలైనప్పుడు ఎంత హ్యాపీగా ఉన్నామో ఇప్పుడు అంతే హ్యాపీగా ఉన్నాం. వినాయక చవితికి ఈ సినిమా రిలీజ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది"అని అన్నారు. డైరెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ "ట్రైలర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. నా తొలి సినిమా వినాయక చవితి పండగ రోజు విడుదల కావడం ఆనందంగా ఉంది"అని తెలిపారు. నిర్మాత సంతోష్ మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. అందరూ సినిమాను చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ శ్రీదేవి విజయ్ కుమార్, డాక్టర్ నరేష్ వికె, వాసుకి తదితరులు పాల్గొన్నారు.



# చిరంజీవితో భేటీ అయిన నిర్మాతలు, ఫెడరేషన్ నాయకులు

గత కొన్ని రోజులుగా వేతనాల పెంపు కోసం సినీ కార్మికుల సమ్మె కొనసాగుతూనే ఉంది. ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్ నాయకుల మధ్య జరిగిన చర్చలు విఫలమైన నేపథ్యంలో తాజాగా చిరంజీవి రంగంలోకి దిగారు. గతంలోనే చిరంజీవిని కలిసిన సినిమా నిర్మాతలు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అయితే ఫెడరేషన్ నేతలతోనూ తాను చర్చలు జరిపిన తర్వాతే తన అభిప్రాయాన్ని వెళ్ళడిస్తానని చిరంజీవి చెప్పారు. ఆ తర్వాత చిరంజీవి.. దీనిని ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్ చర్చల ద్వారానే పరిష్కారం ఆలోచించమని సూచించారు. కానీ ఛాంబర్, ఫెడరేషన్ మధ్య పలు సార్లు చర్చలు జరిగినప్పటికి పరిష్కారం లభించలేదు. ఈ నేపథ్యంలో ఆదివారం చిరంజీవిని ఆయన నివాసంలో నిర్మాతలు, ఫెడరేషన్ నాయకులు విడివిడిగా కలిసి మాట్లాడారు. ఇదిలా ఉంటే.. ఇప్పటికే వివిధ రాష్ట్రాలలో నిర్మాతలు, కార్మికుల మధ్య ఉన్న ఒప్పందాలను గురించిన సమాచారం



చిరంజీవి సేకరించారని తెలుస్తోంది. ఇక చిరంజీవితో చిన్న నిర్మాతలు కూడా సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో నట్టికుమార్, సురేందర్ రెడ్డి, యలమంచిలి రవి, ఆచంట గోపీనాథ్, కేశవరావు పాల్గొన్నారు. సినీ కార్మికుల సమ్మె, చిన్న నిర్మాతల సమస్యలపై ఈ భేటీలో చర్చించారు. అనంతరం నిర్మాత నట్టికుమార్ మీడియాతో మాట్లాడుతూ.. 'మా బాధలను చిరంజీవికి వివరించామని అన్నారు. చిన్న సినిమాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరాం. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులతో మాట్లాడుతానని చిరంజీవి అన్నారు. సమస్య పరిష్కారానికి చిరంజీవి కృషి చేస్తానన్నారని చెప్పారు' నట్టికుమార్. అయితే చిరంజీవితో జరిగిన భేటీ సందర్భంగా నిర్మాత సీ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సినీ కార్మికుల వేతనాలపై చాంబర్, యూనియన్లు చర్చలతో ముందుకెళ్లాలని చిరంజీవి సూచించారు. సామరస్యంగా చర్చలు జరిపి షూటింగ్ మొదలు పెడితే ఓకే.. లేకపోతే రెండు రోజుల వరకూ వేచిచూస్తానని ఆయన చెప్పారు. అప్పటిదాకా మీరు సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకునే ప్రయత్నం చేయండి. అప్పటికీ పరిష్కారం కాకపోతే తన నిర్ణయం చెబుతానని చిరంజీవి పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో చిరంజీవి సూచనను పాటిస్తాము' అని అన్నారు.

# పెద్ది పాట కోసం బుచ్చిబాబు కొత్త ప్లాన్

టాలీవుడ్ లో తెరకెక్కుతున్న మోస్ట్ అవెయిటెడ్ సినిమాల్లో పెద్ది కూడా ఒకటి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్నారు. బుచ్చిబాబు సినిమా అంటే అందులోని పాత్రలు, కథ, ఎమోషన్స్ ఏ రేంజ్ లో ఉంటాయో ఆల్రెడీ ఉప్పెన సినిమాతో అందరూ చూశాం. ఇప్పుడు పెద్ది సినిమా అంతకుమించి ఉంటుందని సమాచారం. నెవర్ బిఫోర్ మేకోవర్ అనౌన్స్‌మెంట్ తోనే భారీ అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతుంది. అంతేకాదు, పెద్ది కోసం చరణ్ కెరీర్ లో మునుపెన్నడూ లేనంత కొత్తగా మేకోవర్ కూడా అయ్యారు. శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటున్న ఈ సినిమాలో చరణ్ కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. త్వరలోనే మరో సాంగ్ షూట్ ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన మేకర్స్ ఓ సాంగ్ ను షూట్ చేయగా, త్వరలోనే మరో సాంగ్ ను షూట్ చేయనున్నట్టు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం త్వరలోనే రామ్ చరణ్, జాన్వీ కపూర్ పై వచ్చే ఓ మాంటేజ్ సాంగ్ ను మేకర్స్ తెరకెక్కించనున్నారట.



# నిధి అగర్వాల్.. రాజాసాబ్ 'సర్ప్రైజ్'

టాలీవుడ్ లో టాలెంటెడ్, ప్రామిసింగ్ హీరోయిన్స్ లిస్టులో అందాల భామ నిధి అగర్వాల్ కచ్చితంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. సవ్యసాచి మూవీతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన అమ్మడు.. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. రీసెంట్ గా హరిహర వీరమల్లు మూవీతో సందడి చేసింది నిధి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటించిన వీరమల్లు కోసం ఐదేళ్లపాటు డేట్స్ కేటాయించింది. కానీ అనుకున్న స్థాయిలో రిజల్ట్ అందుకోని నిధి అగర్వాల్.. ఇప్పుడు రాజా సాబ్ పైనే తన ఆశలన్నీ పెట్టుకుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ మారుతి కాంబోలో హారర్ కామెడీ డ్రామాగా ఆ మూవీ రెడీ అవుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్న రాజా సాబ్ లో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. నిధి అగర్వాల్ తో పాటు రిద్ధి కుమార్, మాళవిక మోహనన్ సందడి చేయనున్నారు. ఆ ముగ్గురూ రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ లో సందడి చేశారు. అందులో నిధి చాలా అందంగా కనిపించారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613